RNI No. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 28 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మే,14, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ఉగ్రవాదాన్ని పూర్తిగా.. నిర్మూలిస్తాం..

మన డ్రోన్లు శత్రువులనుమట్టికరిపించిన వేళ ఆ నినాదం మార్మోగింది: ప్రధాని మోదీ



ఆదంపుర్,మే,13: పంజాబ్‌లోని ఆదంపుర్ వైమానిక దళ స్థావరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటిం చారు. అక్కడ సైనికులను ఉద్దేశించి ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత సైన్యం కృతనిశ్చయంతో ఉందని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మన డ్రోన్లు, క్షిపణులు శత్రువులను మట్టికరిపించిన వేళ 'భారత్ మాతాకీ జై' నినాదం వారి చెవుల్లో మార్మోగిందని అన్నారు. 'భారత్ మాతాకీ జై' నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభి ంచిన ప్రధాని, ఈ నినాదం శత్రువుల వెన్నులో వణుకు పుట్టిస్తోందని వ్యాఖ్యానించారు. భారత సైన్యం కనబరిచిన అసామాన్య ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలని మన సేనలు ప్రతిన బూనాయని తెలిపారు. "మన సైన్యం కనబరిచిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణ్వస్త్రాల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలను మన సైన్యం అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో కూడా 'భారత్ మాతాకీ జై' నినాదా లు మార్మోగాయని, ఆకాశం నుంచి పాతాళం వరకు ఈ నినాదం ప్రతిధ్వనిం చిందని అన్నారు. ఈ పవిత్ర భూమి నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని అన్నారు.

## భార్య ఆత్మహత్య కేసులో భర్తకు బెయిల్...

### భర్త అక్రమ సంబంధం భార్య పట్ల క్రూరత్వం కిందికి రాదు: ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ,మే,13:** భర్తకు వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది భార్య పట్ల క్రూరత్వం గానీ, ఆమె ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాబోదని ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మృతురాలిని ఉద్దేశపూర్వకంగా వేధించినట్లు లేదా హింసించినట్లు నిరూపించనంత వరకు దీనిని నేరంగా పరిగణించలేమని పేర్కొంది. వివాహం జరిగిన ఐదేళ్ల లోపే, 2024 మార్చి 18న అత్తవారింట్లో అనుమానాస్పద రీతిలో మరణించిన భార్య కేసులో, ఐపీసీ సెక్షన్లు 498 ఎ (క్రూరత్వం), 304- బి (వరకట్న మరణం), 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ) కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడైన భర్తకు ఈ సందర్భంగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లు

### ప్రాఫిట్ బుకింగ్ కు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు



**ముంబయి,మే,13:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణతో నిన్న భారీగా లాభపడిన దేశీయ స్టాక్ మార్కెట్ ఈరోజు కుప్పకూలింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడమే దీనికి కారణం. ముఖ్యంగాఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ చిప్ కంపెనీల షేర్ల అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,281 పాయింట్లు కోల్పోయి 81,148కి పడిపోయింది. నిఫ్టీ 346 పాయింట్ల నష్టంతో 24,578 వద్ద స్థిరపడింది. అమెరికా డాలర్ తో పోలిస్తే మన రూపాయి మారకం విలువ రూ. 85.33గా ఉంది.


## అమృత్‌సర్‌లో ఘోరం... కల్తీ మద్యం తాగి 15 మంది కూలీల మృతి..

- మృతుల్లో ఎక్కువ మంది ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులే
- ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్ సహా ఐదుగురి అరెస్ట్

### గతంలోనూ పంజాబ్‌లో కల్తీ మద్యం మరణాలు!



**అమృత్‌సర్,మే,13:** పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మజీతా ప్రాంతంలోని నాలుగు గ్రామాలలో కల్తీ మద్యం సేవించి 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. మృతులలో అత్యధికులు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులేనని, భంగాలీ, మరారీ కలాన్ థెర్వాల్, పాతల్‌పురి గ్రామాలకు చెందిన వారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్‌ను అరెస్టు చేసినట్లు అమృత్‌సర్ రూరల్ పోలీసులు వెల్లడించారు. కల్తీ మద్యం సరఫరా వెనుక ప్రభ్‌జిత్ సింగ్ సూత్రధారి అని తేలిందన్నారు. దీంతో పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రభ్‌జిత్ సింగ్ సోదరుడు కుల్బీర్ సింగ్ అలియాస్ జగ్గూ, సాహిబ్ సింగ్ అలియాస్ సరాయ్, గుర్జంత్ సింగ్, జీతా భార్య నిందర్ కౌర్‌లను కూడా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. బాధితులందరూ సాయంత్రం ఒకే షాపులో మద్యం కొనుగోలు చేసినట్లు తేలిందని అధికారులు వెల్లడించారు.





## సీజేఐగా రిటైర్ అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా

**న్యూఢిల్లీ,మే 13:** భారత ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా మంగళవారం పదవీ విరమణ చేశారు. సుప్రీంకోర్టు 51వ సీజేఐగా 2024 నవంబర్ 11న బాధ్యతలు చేపట్టారు. ఆరునెలల పదవీ కాలం ముగియడంతో నేడు రిటైర్ అయ్యారు. కాగా సుప్రీంకోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం బాధ్యతలు చేపట్టబోతున్నారు. గవాయ్ ని సుప్రీంకోర్టు 52వ సీజేఐగా రేపు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమా ణస్వీకారం చేయించనున్నారు.

## అమెరికా వస్తువులపై భారత్ ప్రతీకార సుంకాలు..?



**న్యూఢిల్లీ,మే 13:** భారత్‌లో ఉత్పత్తయ్యే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా విధించిన టారిఫ్ లకు ప్రతిస్పందనగా.. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై టారిఫ్ లు విధించాలని ప్రతిపాదిస్తున్నట్లు భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థ కు తెలి పింది.ఈ రెండు దేశాలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతుండటంతో.. ఈ ప్రతిపాదన ప్రాముఖ్యతను సంతరించుకుంది. అమెరికా విధించిన టారిఫ్ ల కారణంగా సుమారు 7 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఉత్పత్తులపై ప్రభావం ఉంటుందని, టారిఫ్‌ల మొత్తం 2బిలియన్ డాలర్ల వరకూ ఉండవచ్చని కమ్యూనికేషన్ సూచించింది. గతంలో అమెరికా భారత్ ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ లు విధించిన విషయం తెలిసిందే



## మరో కీలక ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

### పీఎస్ఎల్వీ-సీ61 ప్రయోగానికి రెడీ అవుతున్న ఇస్రో

- రీశాట్-1బీ శాటిలైట్ ను కక్ష్యలో ప్రవేశపెట్టనున్న ఇస్రో
- సైనిక దళాలకు వ్యూహాత్మకంగా ఉపయోగపడనున్న రీశాట్-1బీ


**న్యూఢిల్లీ,మే,13:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) వేదికగా ఈ నెల 18వ తేదీ ఉదయం 6.59 గంటలకు పీఎస్ఎల్‌వీ-సీ61 వాహక నౌకను ప్రయోగించనున్నారు. షార్‌లోని మొదటి ప్రయో గ వేదిక నుంచి జరగనున్న ఈ ప్రయోగం ద్వారా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న భూ పరిశీలన ఉపగ్రహం 'రీశాట్-1బీ'ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల ను శాస్త్రవేత్తలు చురుగ్గా పూర్తి చేస్తున్నారు. ఈ రీశాట్-1బీ ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ అపార్చర్ రాడార్ (సార్)దీని ప్రధాన ప్రత్యేకత. ఈ రాడార్ సాయంతో పగలు లేదా రాత్రి అనే తేడా లేకుం డా, ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూ ఉపరితలాన్ని అత్యంత స్పష్టతతో కూడిన (హై-రిజల్యూ షన్) చిత్రాలను తీయగలదు. ప్రస్తుతం భారత్-పాకిస్థా న్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దళాలకు అత్యంత వ్యూహా త్మకంగా ఉపయోగపడనుంది. దేశ భద్రత, అందించడలో రీశాట్-1బీ కీలక పాత్ర పోషించనుంది.ఉగ్రవాదుల స్థావరాలు, వారి కదలికలను పసిగట్టడంతో పాటు, సరిహద్దు ప్రాంతాలలో శత్రు సైన్యాల కార్యకలా పాలను కూడా ఇది నిశితంగా పరిశీలించి,అధిక రిజల్యూషన్ ఛాయాచిత్రాలను అందించగలదు.



## ఇకపై నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకే డబ్బులు

### కీలక నిర్ణయం దిశగా రేవంత్ సర్కార్..!

**హైదరాబాద్, మే,13, తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె.రామకృష్ణరావు ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.



## సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లిన ట్రంప్

**న్యూఢిల్లీ,మే 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనకు వెళ్లారు. ఇందులో భాగంగా సౌదీ అరేబియాకు వెళ్లారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా పర్యటనకు వెళ్లారు. ఇందులో భాగంగా సౌదీ అరేబియా కు వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో రియాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రంప్‌కు సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ఘనంగా స్వాగతం పలికారు. ట్రంప్ ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం సౌదీ గగనతలంలోకి చేరుకోగానే.. రాయల్ సౌదీ ఎయి ర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి.అధ్యక్షుడు ట్రంప్ నాలుగు రోజుల పాటు పశ్చిమాసియాలో పర్యటించనున్నారు.

## చార్మినార్ వద్ద సుందరీమణుల హెరిటేజ్ వాక్..

### పోలీసుల భారీ బందోబస్తు..!



**హైదరాబాద్,మే,13,తెలంగాణ పత్రిక :** నిత్యం రద్దీగా ఉండే చార్మినార్ మంగళవారం నాడు విభిన్నంగా కనిపించింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పాతబస్తీలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు పర్యటించనున్నారు. హెరిటేజ్ వాక్ కోసం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఒక్కరోజు చిరు వ్యాపారుల దుకాణాలు కూడా మూసివేయించారు. చార్మినార్ వద్ద సుందరీమణులకు గ్రాండ్ వెల్‌కమ్ కార్యక్రమంలో భాగంగా అక్కడి పరిసరాలను పూలతో అందంగా అలంకరించారు. ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే.

## పొల్లాచి లైంగిక వేధింపుల కేసు.. 9 మందికి జీవిత ఖైదు



**చెన్నై,మే13:** తమిళనాడులోని పొల్లాచి లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పువెల్లడించింది. తీర్పు కోసం ఆరేళ్లుగా ఎదురుచూ స్తున్న బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను దోషులుగా నిర్ధారించిన కోయంబత్తూరు మహిళా ప్రత్యేక కోర్టు.. వారికి జీవిత ఖైదు విధించింది. బాధిత మహిళలకు రూ.85 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.2019 కేసులో ఈ ముఠా మహిళలను స్నేహం పేరుతో ప్రలోభపెట్టి లైంగిక వేధిం పులకు గురిచేసి బ్లాక్‌మెయిల్ చేసింది. ఓ బాధితురాలు దొంగతనం ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత ఈ కేసు మొదట వెలుగులోకి వచ్చింది.

# న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చండి

## - వికలాంగుల 49 డిమాండ్లతో డైరెక్టరేట్ ఎదుట ధర్నా


## - జీఎం ప్రభంజన్ రావుకు వినతిపత్రం అందజేసిన ఎన్పీఆర్డి

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం (భైంసా) మే 13 (తెలంగాణ పత్రిక): నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 48మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన 15లక్షల 50 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మంగళవారం భైంసాలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, నాయకులు సాయినాథ్,ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాలిసెట్ పరీక్ష ప్రశాంతం 95 శాతం మంది హాజరు



TS POLYCET 2025 CENTRES -PRESENT / ABSENT STATEMENT- RAJANNA SIRCILLA DISTRICT.

DC-08 POLYCET-2025 RAJANNA SIRCILLA DISTRICT ATTENDANCE SHEET

| S.No | Centre Code | Centre Name | Total Capacity | ALLOTTED M | ALLOTTED F | PRESENT M | PRESENT F | Total Present | ABSENT M | ABSENT F | Total Absent |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1801 | SRRS Government Polytechnic,Agraharam, Sircilla | 408 | 181 | 227 | 165 | 214 | 379 | 16 | 13 | 29 |
| 2 | 1802 | Government Junior College(Boys),Near Ambedkar Chowk,Sircilla | 288 | 126 | 162 | 123 | 158 | 281 | 3 | 4 | 7 |
| 3 | 1804 | Kusuma Ramaiah ZPHS (BOYS),Near Ambedkar Chowk,Sircila | 360 | 135 | 225 | 129 | 219 | 348 | 6 | 6 | 12 |
| 4 | 1805 | ZPHS (Girls),Near Police Station,Geetha Nagar ,Sircilla | 312 | 142 | 170 | 136 | 166 | 302 | 6 | 4 | 10 |
| 5 | 1806 | Government Degree College,Agraharam,Sircilla | 288 | 131 | 157 | 122 | 149 | 271 | 9 | 8 | 17 |
| 6 | 1808 | ZPHS Nehru Nagar,Sircilla | 240 | 124 | 116 | 112 | 111 | 223 | 12 | 5 | 17 |
| 7 | 1812 | ZPHS THANGALLAPALLY, SIRCILLA | 240 | 116 | 124 | 107 | 116 | 223 | 9 | 8 | 17 |
| TOTAL STRENGTH | | | 2136 | 955 | 1181 | 894 | 1133 | 2027 | 61 | 48 | 109 |

| | M | F | TOTAL |
|---|---|---|---|
| PRESENT | 894 | 1133 | 2027 |
| PERCENTAGE | 93.6 | 95.93 | 94.89 |

సిరిసిల్ల, మే13,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో మంగళవారం పాలిసెట్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పరీక్షల కోఆర్డినేటర్ ప్రభాకరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల, సిరిసిల్ల బాలుర జూనియర్ కళాశాల, కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్, గీతా నగర్ జడ్పిహెచ్ఎస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం, జడ్పిహెచ్ఎస్ నెహ్రూ నగర్, జెడ్పిహెచ్ఎస్ తంగళ్ళపల్లిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏడు పరీక్ష కేంద్రాల్లో కలిపి 2,136 విద్యార్థులు పరీక్ష రాయాల్సిఉండగా, 2,027 మంది హాజరు అయినట్లు జిల్లా కో ఆర్డినేటర్ తెలిపారు. బాలురు 894 మంది, బాలికలు 1,133 మంది కలిపి మొత్తం 2,027 మంది, 94.89 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు.

## బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ కు సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే13:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు కోడే రమేష్ ను మండలంలోని జగదాంబ తండా దమ్మన్నపేట నాగంపేట గ్రామాల లోని భాజపా నాయకులు పూల్య నాయక్. భాస్కర్ నాయక్. నర్సింలు. దేవగౌడ్. విగ్నేష్ గౌడ్. దేవరాజులు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరితో మమేకమై ఉంటూ ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతానని మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మండల బిజెపి శ్రేణులు నాకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం నాగరాజు గౌడ్. డాక్టర్ సత్యనారాయణ. ఎల్లెందర్. మల్లేష్ .చంద్రం. దేవేందర్ యాదవ్. మిత్రులు నరేష్. మధు. రాజ్ కుమార్. బాల్ నర్సు. శ్రీధర్ రెడ్డి. రఘు. సుభాష్ తదితరులు పాల్గొన్నారు

## ఉచితంగా మజ్జిగ పంపిణీ

కల్లూరు, మే 13 (తెలంగాణ పత్రిక)జానపాటి రోజ్ వేణు - సావిత్రి 25 వ పెళ్లిరోజు (సిల్వర్ జూబ్లీ) సందర్భంలో, వారి కుమార్తె సుష్మ ఎంబిబిఎస్ థర్డ్ ఇయర్ పాస్ అయిన సందర్భంగా వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి సాంత్వన కలిగించాలి అనే సంకల్పంతో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫున, కల్లూరు మండల ప్రజల తరఫున జానపాటి రోజ్ వేణు -సావిత్రి (ప్రెస్ రిపోర్టర్) దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుమార్తె సుష్మ ఎంబిబిఎస్ థర్డ్ ఇయర్ పాస్ అయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన దాత రోజ్ వేణుకి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



షాద్ నగర్/మే 13(తెలంగాణ పత్రిక)తెలంగాణలో వికలాంగుల సమస్యల పరిష్కారానికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం, హైదరాబాద్ వద్ద విస్తృత స్థాయిలో ధర్నా నిర్వహించారు. "సామాజిక భద్రత కల్పించండి", "రిజర్వేషన్లు అమలు చేయండి", "కమిషన్ ఏర్పాటు చేయండి" వంటి నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా జీఎం ప్రభంజన్ రావు దివ్యాంగుల నుండి వినతిపత్రం స్వీకరించి, వారి డిమాండ్లు ప్రభుత్వానికి చేరవేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్పీఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య చేసిన కీలక వ్యాఖ్యలు,రాష్ట్రంలో 43 లక్షల వికలాంగులు, కానీ కేవలం 4.9 లక్షల మందికే పెన్షన్. 2016, ఆర్ బి డబ్ల్యు డి చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమలులో లేవు. మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు పెరుగుతున్నా చర్యలు లేవు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పదోన్నతులు, ఉపాధి అవకాశాలు అమలు కావడం లేదు. టీసీపీసీ కేంద్రాలు, వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం చేయాలి. ప్రత్యేక రక్షణ చట్టం, వికలాంగుల కమిషన్ ఏర్పాటు కావాలి. వివాహ ప్రోత్సాహం రూ.5 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి ఇవ్వాలి, ఉపాధి హామీ పథకంలో 150 రోజులు పని, డ్వాక్రా మాదిరిగా ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేయాలిఉచిత బస్సు ప్రయాణం, వైద్య బీమా, హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు అందించాలి. ప్రత్యేక గిరిజన విద్యాసంస్థలు, ఇంటర్-డిగ్రీ కళాశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలిఎన్పీఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ డిమాండ్లు,భవిత్ సెంటర్లు ప్రతి మండలంలో, ఎన్హెచ్సీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు. ప్రత్యేక కమిషన్, అవమానాలపై రక్షణ చట్టం. అంత్యోదయ రేషన్ కార్డు, వివాహ ప్రోత్సాహం రూ.2 లక్షలకు పెంపురాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్ డిమాండ్లు,పెన్షన్ రూ.6000కి పెంపు, తీవ్ర వైకల్యం ఉన్నవారికి రూ.25,000 ప్రత్యేక అలవెన్స్,బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ప్రతి పాఠశాలలో స్పెషల్ టీచర్లు,డిజిటల్ రైల్వే కార్డులు, సాంస్కృతిక ఉద్యోగాలు 5% రిజర్వ్ చేయాలి,సభ్యులు సి. సాయమ్మ, జె. రాజు,ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శ,పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహాలను విడుదల చేయాలి,ఉన్నత విద్య చదివిన వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి,వికలాంగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం: జీఎం హామీ,జీఎం ప్రభంజన్ రావు మాట్లాడుతూ, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వివాహ ప్రోత్సాహం, సౌకర్యాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సమాజ చైతన్యమే యువత లక్ష్యం కావాలి

## ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉద్ఘాటన



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 13సమాజ చైతన్యమే యువతకు లక్ష్యం కావాలని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉద్ఘాటించారు . ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో కరపత్రాలు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఇటీవల కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజానికి కంటకులుగా మారుతున్నారని ఇది అంత శ్రేయస్కరం కాదని అందువల్ల అఖిల భారత యువజన సమాఖ్య సభ్యులు దేశ సమైక్యతకు సమగ్రతకు అంకితమై సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని తద్వారా యువత పెడదారి పట్టకుండా చూడొచ్చని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో దేశంలో ఉగ్రవాదాన్ని అణచి వేసేందుకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కు బౌద్ధ మతాలు అన్ని ఏకతాటి పైకి వచ్చి భారత్ మాతాకీ జై అనే ఒక చైతన్యవంతమైన నినాదం ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని ఇది భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని దేశంలో కుల మత తత్వాలకు స్వస్తి పలికే యువత సమాజం నుంచి ఉద్భవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పరికె వివేక్ రాము ఉన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్

# సెంటర్లను ఏర్పాటు చేయాలి...

## - జిఎం హెచ్ఆర్డి రఘుపతి ని కలిసి వినతి పత్రం-తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్...



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 13 మే( తెలంగాణ పత్రిక):తెలంగాణ వ్యాప్తంగా అనేకమంది విద్యార్థులు టెక్నికల్గా నాన్ టెక్నికల్గా ఐటిఐ బీటెక్ మరియు తదితర టెక్నికల్ కోర్సులు చదివి వారికి సరియైన నైపుణ్యాల్లో శిక్షణ లేకుండా ఆ రంగాలలో సరియైన శిక్షణ లేకుండా అనేకమంది నిరుద్యోగ యువత తెలంగాణ వ్యాప్తంగా అన్యాయం అయిపోతున్నారని సింగరేణి వ్యాప్తంగా ప్రతి ఏరియాలో మూడు నాలుగు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో వారి చదువుకు తగ్గ భవిష్యత్తు తరాలకు అవసరమయ్యే ప్రస్తుత సమాజంలో టెక్నికల్ గా వాళ్లకు అవసరమయ్యే స్కిల్ ను నిరుపేద నిరుద్యోగ యువతకు నేర్పించి సమాజంలో మెరుగైన విద్యను అందించడంతోపాటు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు అభివృద్ధి చేస్తే నాణ్యమైన పని తెలిసిన అభ్యర్థులు అన్ని పారిశ్రామిక రంగాలలో ముఖ్యంగా సింగరేణిలో కూడా నాణ్యమైన ఉద్యోగస్తులు దొరుకుతారని ప్రతి ఏరియాలో ఐదు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మంగళవారం సాయంత్రం జీఎం హెచ్ఆర్డి రఘుపతి ని మర్యాదపూర్వకంగా కలిసి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వల్ల ఉపయోగాలు విద్యార్థులకు వారు చదువుకున్న సబ్జెక్టులలో డిగ్రీలలో బీటెక్లలో స్కిల్స్ లేకపోవడం వలన నిరుద్యోగులు ఎంత అన్యాయం అయిపోతున్నారు నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఎంత అన్యాయం అయిపోతున్నారు స్కిల్స్ లేకపోవడం వలన ఆ విద్యార్థులకు బయట ప్రైవేట్ కంపెనీలలో గాని ప్రభుత్వ రంగ సంస్థల్లో గాని మనలాంటి సింగరేణి సంస్థలు ఉద్యోగాలు రాకపోవడానికి ఎక్కడ వెనుకబడి పోతున్నారు కారణాలు చెప్పి సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఐఆర్ఎస్ గొప్పగా ప్రతి ఏరియాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కి సి ఎస్ ఆర్ ఫండ్ నిధులను విడుదల చేస్తూ నిరుపేద విద్యార్థులందరూ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో వారికి చదువుకు తగ్గ స్కిల్స్ నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు అధిరోహించాలని సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సార్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని కొత్తగూడెంలో కూడా 5 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కార్పొరేట్ ఏరియాలో మైన్స్ ఏరియాలో ముఖ్యంగా ఐదు సెంటర్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా సివిల్ సర్వీస్ ఐఏఎస్ ఐపీఎస్ కోచింగ్ లు కూడా అందులో శిక్షణ ఇవ్వాలని నిరుపేద డిగ్రీ పాసైన విద్యార్థులందరికీ సివిల్ సర్వీస్ కోచింగ్ కోసం కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా ఏర్పాటు చేస్తూ సింగరేణి ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ని కొత్తగూడెంలో ఏర్పాటు చేయాలని ఆల్రెడీ సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కి మా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగిందని కిందిస్థాయిలో అధికారులు దానికి పునాది వేయాలని ఈ సందర్భంగా కోట శివశంకర్ జిఎం హెచ్ఆర్డి రాకపోతే ని విజ్ఞప్తి చేయడం జరిగింది..

# కొనుగోలు కేంద్రాలలో తూకంలో పారదర్శకత పాటించాలి

## - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మే 13 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరంపేట:వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం చిన్న శంకరంపేట మండలం లోని ఎస్ కొండాపూర్. గవ్వలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు వాయు పుత్ర రైస్ మిల్లు సంబంధించిన గోదాం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో యాసంగి కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగానిర్వహిస్తున్నామని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పరిశుభ్రమైన ధాన్యానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర వచ్చే విధంగా రైతులకు అవగాహన చేయాలన్నారు. తూకం విషయంలో పారదర్శకత అవసరమని ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 71. రైసు మిల్లులకు ధాన్యం ఎగుమతి చేస్తున్నామని, రైతులు ఎవరికీ ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. పేమెంట్ పెం డింగ్ జరగాల్సిన ధాన్యానికి మిల్లర్స్ అంగీకార పత్రం తీసుకుని 48 గంటల్లో అకౌంట్లో డబ్బులు అయ్యేవిధంగా చూస్తున్నామన్నారు. రాబోవు 15 రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట తాసిల్దార్ మన్నన్ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 13 (తెలంగాణ పత్రిక)నాగుపల్లి గ్రామం లో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి గుడి లో సోమవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరిగిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శ్రీ లక్ష్మి నారాయణ స్వామి గుడి లో, శ్రీ నాగ లింగేశ్వర స్వామి గుడి లో జరిగిన పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. నాగుపల్లి ఆలయ కమిటీ, నాగుపల్లి గ్రామ పెద్దలు, భక్తులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ని సన్మానించారు. అనంతరం నాగుపల్లి గ్రామం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పెద్దలు కందిమళ్ళ లక్ష్మి నారాయణ నివాసం లో కందిమళ్ళ కుటుంబ సభ్యులను, గ్రామస్తులను కలుసుకున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా..



సత్తుపల్లి, మే 13 (తెలంగాణ పత్రిక)పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రం ను సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు, పాదాచారులు, ప్రజలకు ఉపయోగపడే, వేసవికాలం దాహాన్ని తీర్చడానికి మంచి సంకల్పంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగుల సామ్యూల్ , మానుకోట ప్రసాద్ ,ఐ శ్రీను, మట్టా చెన్నారావు, జీవన్ , సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ అందజేత



కరీంనగర్ టౌన్,మే 13(తెలంగాణ పత్రిక) ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత డిసెంబర్ నెలలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన ఉజ్వల యాజమాన్యం

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) మే 13: మంగళవారం స్థాని%జ%క ఉజ్వల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సదాశివపేట మునిపల్లి, కొండాపూర్, మోమిన్ పెట్, మర్పల్లి మండలాల్లోని 90 పాఠశాలల పదవ తరగతి పాఠశాలల వారీగా ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదాశివపేట ఎంఈఓ ఎం శంకర్ విచ్చేసి విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ భవిష్యత్తులో ఇదే పట్టుదలతో నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి చదివి తల్లిదండ్రుల యొక్క ఆశలను నెరవేర్చాలని అన్నారు. విద్యార్థులను సన్మానించడం అనే ఆలోచన కళాశాల యాజమాన్యం కు రావడం చాలా అభినందనీయమని అన్నారు. ఇట్టి కార్యక్రమాలు విద్యార్థులకు చాలా ప్రేరణ కల్పిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు రఘువర్ధన్ రెడ్డి, నీలకంఠం, ముద్ద నాగనాథ్, కరస్పాండెంట్ పోల వెంకటేశం, లెక్చరర్లు సునీత, నరేష్, వరలక్ష్మి, జీవిత, లావణ్య, సమీర్, రాజు, మమతలు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా ..?

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ది అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్దం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ది చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిషంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లో ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోం ది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరా బాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి.

## మా ప్రజాపాలనలో అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 13:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు గత బిఆర్ఎస్ తొమ్మిది సంవత్సరాల పాలనలో పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఇసుక మాఫియాను పెంపొందించి ఒక ముఠాగా ఏర్పాటు చేసి విచ్చలవిడిగా అధిక డబ్బులకు అమ్మి సొమ్ము చేసుకున్నారు ఇసుక దోపిడీని దురాగతాన్ని అడ్డుకున్నందుకు నేరెళ్ల యువతను విచక్షణ రహితంగా హింసించి ఎన్నో ప్రలోభాలకు గురిచేసి అడ్డదారిగా ఇసుకను అమ్ముకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీది కానీ మా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి హయాంలో ప్రభుత్వం సహజ వనరులను కాపాడాలనే ఉద్దేశంతో నిరుపేదలైన ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతనంగా ఇందిరమ్మ ఇండ్లకు షానిట్యాక్స్ పేరిట పేదలకు అతి తక్కువ ధరలో అందుబాటులో ఉండే విధంగా ఇసుకను అందించాలని మధ్యవర్తుల దళారులకు అప్పజెప్పకుండా పేదలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటుంది పేదలు ఇల్లు కట్టుకోవడానికి అందించే ఇసుక విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నాం ఇట్టి సమావేశంలో మండల యూత్ నాయకులు గంగిస్వామి, రాజశేఖర్, సోషల్ మీడియా శంకర్, ఏఎంసి డైరెక్టర్లు ఏ ప్రభాకర్, కె బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అంజా గౌడ్, మోహన్ నాయక్, రావర్తి బాబు, వంశీ, అజ్మీర భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు నుస్రతుల్లా హుస్సేన్,లక్ష్మి నారాయణ గౌడ్, జంగం రాజులు, అక్క పెల్లి బాలయ్య, లక్కం నాంపల్లి, బంగ్లా రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, తాజుద్దీన్, నక్క ప్రశాంత్ నల్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

## సజావుగా జరుగుతున్న టి.జీ పాలీసెట్ ప్రవేశ పరీక్ష

### పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



సిరిసిల్ల, మే13,(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి,గీతా నగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ – 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టి.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపర్డెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థల ఎన్నికలలో పదవులు దక్కుతాయి

### - ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, మే 13 (తెలంగాణ పత్రిక) పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థల ఎన్నికలలో పదవులు దక్కుతాయని, సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిదులుగా శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావులు హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నిర్మాణం గ్రామస్థాయి, బూత్ లెవెల్ లో బలోపేతం చేయాలన్నారు. అన్ని కమిటీల వేసి క్యాడర్ ను పెంచాలని, పట్టణాలు, మున్సిపాలిటీ లెవల్లో డివిజన్ల వారీగా అధ్యక్షులను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. మండలాల్లోని గ్రామపంచాయతీ స్థాయిలో అధ్యక్షులను నియమించి పార్టీ బలోపేతం చేయాలని, మండల ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి, నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామాకం గురించి పలు సలహాలు, సూచనలను ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకుని,పార్టీ కష్ట కాలం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధి, గెలుపు కోసం కృషి చేసిన పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సమూచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ,కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్లు దోమ ఆనంద్,భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఏఎంసీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చలగుళ్ళ నర్సింహారావు, పింగుల సామ్యేల్, కమల్‌పాషా, షరీఫ్, ఏ రామారావు, మానుకోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో పలకరింపు-ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజన్నీ నిర్మించడమే స్వేరో లక్ష్యం:మంద శ్యామ్ స్వేరో



నర్సంపేట మే 13 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామం లో వరంగల్ జిల్లా స్వేరోస్ అధ్యక్షులు సిద్దు ఆధ్వర్యం లో గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన గోవిందు ఉదయ్ కుమార్ కి స్వేరస్ ఆధ్వర్యంలో స్వేరో పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా స్వేరో సర్కిల్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు , బి ఆర్ ఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు మంద శ్యామ్ పాల్గొని మాట్లాడుతూ అందరూ చేసే విధంగా మందు బాటిల్ లతో బీర్ సీసాలతో కాకుండా ఒక నూతన సంస్కృతి పద్ధతిలో ఆరోగ్యవంతమైన సమాజ కోసం వినూత్నంగా తర తరాలుగా మద్యానికి బానిసలై జీవితాలను కోల్పోతున్న ఈ పద్ధతిని రూపు మాపడం కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన నుంచి పుట్టిందే ఈ స్వేరోస్ పలకరింపు. అందుకే స్వేరోస్ ఏర్పాటు చేసే పలకరింపు కార్యక్రమం లో మందు బాటిళ్లు బీరు సీసాలతో కాకుండా సళ్ళ,మజ్జిగ,పండ్ల రసాలతో నిర్వహిస్తారనీ అన్నారు అదే విధంగా గోవిందు ఉదయ్ కుమార్ కుటుంబానికి స్వేరోస్ ఎల్లప్పుడూ ధైర్యంగా అండగా ఏ కష్టంలో నైనా మీ వెన్నంటూ ఉంటారని అన్నారు ఈ కార్యక్రమం లో స్వేరోస్ రిసోర్స్ పర్సన్ చింత సదానందం స్వేరోస్ కో కన్వీనర్ బోట్ల ప్రశాంత్ , ఫీట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుకర్ ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందకట్ల ప్రవీణ్ , జిల్లా స్పోక్ పర్సన్ జయరాజ్ ,దుగ్గొండి మండలం స్వేరో నాయకులు జన్ను ప్రవీణ్ , చందు , మనోజ్ ,అనిల్ 50 మంది స్వేరోలు పాల్గొన్నారు.

## మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, మే13,(తెలంగాణ పత్రిక):జిల్లాలోని అర్హులైన మైనార్టీ విద్యార్థులు మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో చేరాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. మైనార్టీ సంక్షేమ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ విద్యాసంస్థ బాధ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో మైనార్టీ గురుకుల సంక్షేమ విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం ఐదవ తరగతిలో ప్రవేశానికి 60 సీట్లు (మైనార్టీ పిల్లలకు) కలవని, 6 నుంచి 8వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ చేస్తారని పేర్కొన్నారు. సిరిసిల్ల విద్యాసంస్థలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపిసిలో కలిపి మొత్తం 80 సీట్లు కలవని, వేములవాడలోని విద్యాసంస్థలో ఎం ఎల్ టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) 30, డెయిరీ టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు కలవని వివరించారు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు.79950 57908 73311 70865, జిల్లాలోని అర్హులైన విద్యార్థులందరూ అడ్మిషన్ పొందాలని సూచించారు.పోస్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల విద్యాసంస్థల జిల్లా ఇన్చార్జ్ భారతి, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు లక్ష్మీనారాయణ, ఫాతిమా పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



పరకాల నియోజకవర్గం మే 13. (తెలంగాణ పత్రిక) గీసుకొండ గ్రామంలో మేకల నర్సమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించారు. ఆమె అంత్యక్రియల ఖర్చుల సహాయార్థం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ5000/–ల ఆర్థికసహాయాన్ని పంపగా అట్టి నగదును ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో వీరితోపాటు గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు మహ్మద్ సోనీ, యాదగిరి కుమారస్వామి, కోట రాంబాబు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత వేసవి శిక్షణా శిబిరం పూర్తి



సదాశివపేట,మే 13, (తెలంగాణ పత్రిక ) –ఎన్.శంకర్, మండల విద్యాధికారి, సదాశివపేట మండలం. రాష్ట్ర విద్యాశాఖా ఆదేశం ప్రకారం గతనెల 25 నుండి ప్రారంభమై ఈనెల 13 వరకు (15 రోజుల పాటు) సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల దాదాపుగా 65 మంది విద్యార్థులకు ప్రభుత్వ రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ వేసవి శిబిరంలో ఆర్ట్,కుట్లు అల్లికలు, మెహిందీ,డాన్స్ అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఆర్ట్ ను రాజశేఖర్,కుట్లు అల్లికను విజయలక్ష్మి, మెహిందిని ఎస్.కె.అంజుమ్, డ్యాన్సును మైథిలి లు శిక్షణ ఇచ్చారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ అంశాలే కాకుండా వేరు వేరు అంశాలపై శిక్షణా ఇచ్చేందుకు టీచర్స్ ముందుకు వచ్చారని, ముగింపు కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించి ప్రోత్సహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ఎంఆర్సి స్టాఫ్ అక్బర్,రాజేశ్వర్, మల్లేశం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మార్కెట్ కమిటీ చైర్మన్



గజ్వేల్ ప్రతినిధి, మే 13, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన బండారి సాయి మల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుకున్న కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్, కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని యొక్క కుటుంబం నిరుపేదది కావడంతో కొంత ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, మల్లం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కూరగాయల మార్కెట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట మే 13 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉండడంతో మున్సిపాలిటీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది.అనంతరం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగంగా ఉంచారని, తక్షణమే వినియోగంలో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ వర్షాకాలం సీజన్లోపు మట్టిలో బురుదలో నేల పైన పెట్టడానికి వీలు లేదని రోడ్డుపై విచ్చలవిడిగా కూరగాయల అమ్మకుండా ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ,డిఈ,ఇంజనీర్లు కూరగాయల వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# గ్రామాల మధ్య రోడ్ల అనుసంధానంతో గ్రామ స్థాయిలో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం

## - సంగారెడ్డి నియోజకవర్గంలో రూపాయలు 90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు- సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం-మంత్రి దామోదర రాజనర్సింహా

సంగారెడ్డి కాంగెస్సీ(తెలంగాణ పత్రిక) మే 13:సంగారెడ్డి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజక వర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభం చేశారు. పోతిరెడ్డిపల్లి (ఎన్ హెచ్ 65 ) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు ,కొండాపూర్ మండలంలోని మరే పల్లి నుచి సీతకుంటకు గల వివిధ బీటీ రోడ్ల నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐ ఐ చైర్పన్ నిర్మలా జగ్గారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.సంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉ త్పత్తుల మార్కెట్‌కు చేరవ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాంతాలు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగ వంతమవుతుందని తెలిపారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందని పేర్కొన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి రాంరెడ్డి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథా రిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష

మే 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి జైలు కు తరలించిన జగిత్యాల పోలీస్. మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ 105 బిఎన్ఎస్ (ఓల్డ్ సెక్షన్ 304 పార్ట్ 2 ఐపిసి) క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నేరానికి గరిష్టంగా జీవిత ఖైదు శిక్ష విధించడం జరుగుతుంది. ఎవరైనా ఒక వ్యక్తి తాగి వాహనం నడపడం వలన ప్రమాదం జరుగుతుంది అని తెలిసి కూడా మద్యం మత్తులో వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలు చేస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుంది.ఫిర్యాది పొదం రాజశేఖర్ తండ్రి రాజమల్లు, వయస్సు 31 సంవత్సరాలు, కులము మున్నూరు కాపు, నివాసం హనుమాన్ వాడ జగిత్యాల నిందితుడు నస్పూరి మనిదీప్ తండ్రి: రమేష్, వయస్సు 28 సంవత్సరాలు, హనుమాన్ వాడ జగిత్యాల ప్రస్తుతం నివాసం కృష్ణ నగర్, జగిత్యాల (డ్రైవర్ ఆఫ్ కార్ టాటా టియాగో వాహనం బి.నం.టిఎస్ 21-జీ-3465)నిన్న అనగా తేదీ:12-05-2025 న సాయంత్రం అందాజ ఆరు గంటల సమయంలో జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన ఫిర్యాది అన్న యగు పొదం మల్లేష్ తండ్రి రాజమల్లు, వయస్సు 36 సంవత్సరాలు, కులము:మున్నూరు కాపు, అను వ్యక్తి తన యొక్క తమ్ముని ఫిర్యాది కూతురు అయిన పొదం వితన్వి తండ్రి రాజశేఖర్, వయస్సు, 23 నెలలు, కులం మున్నూరు కాపు, అను పాపని తన యొక్క బజాజ్ మోటార్ సైకిల్ బి.నం.టి ఎస్ 21-క-8137 గల దానిపై కూర్చుండబెట్టుకొని తన ఇంటి నుండి బయలుదేరి కండ్లపల్లి రోడ్డులో గల తన తోట వైపుకు వెళుతుండగా వారి ఇల్లు దాటి 100 మీటర్లు దూరం వెళ్ళగానే అదే సమయం లో వారికి ఎదురుగా కండ్లపల్లి వైపు నుండి హనుమాన్ వాడ వైపు వస్తున్న టాటా టియాగో వాహనం బి.నం.టిఎస్ 21-జీ-3465 గలదానిని నడుపుతున్న వ్యక్తి (డ్రైవర్) అతిగా మద్యం సేవించి అట్టి కారును అజాగ్రత్తగా, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు కు కుడివైపునకు వచ్చి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా అట్టి ప్రమాదంలో పొదం మల్లేష్ కు మరియు అతని తమ్ముని కూతురు వితన్వి కి తలకు మరియు శరీరంపై ఇతర చోట్ల బలమైన రక్త గాయాలు అవ్వడం వల్ల అదే సమయం లో అక్కడే వున్న



ముద్దం రాజేష్ మరియు ఫిర్యాది యగు పొదం రాజశేఖర్ తో పాటు మరి కొందరు కలిసి వెంటనే అపస్మారక స్థితి లో వున్న వారిద్దరిని హాస్పిటల్ కి తరలించగ అక్కడ డాక్టర్లు పరిశీలించి పొదం మల్లేష్ చనిపోయినాడు అని నిర్ధారించినారు తర్వాత పొదం వితన్విని ఎంసిహెచ్ హాస్పిటల్ జగిత్యాలకు తరలించగా అక్కడ అదే రోజు సాయంత్రం 07:00 గంటల సమయంలో డాక్టర్లు పరీక్షించి చనిపోయినది అని చెప్పినారు. అట్టి కారును నడిపిన వ్యక్తి నస్పూరి మనిదీప్ తండ్రి: రమేష్, వయస్సు: 28సంవత్సరాలు, హనుమాన్ వాడ జగిత్యాల ప్రస్తుతం నివాసం కృష్ణ నగర్, జగిత్యాల నివాసి నిన్న సాయంత్రం సమయంలో జగిత్యాల పట్టణంలో గల ధర్మపురి రోడ్డులో మిషన్ కాంపౌండ్ ఏరియాలో ఉన్న శివ సాయి వైన్స్ లో బీర్లు కొనుగోలు చేసి తన మిత్రులను తీసుకొని పోరండ్ల వైపు వెళ్లి అక్కడ ఒక ప్రదేశం లో కూర్చొని అతిగా మద్యం సేవించి మళ్ళీ తిరిగి కారులో వస్తూ కండ్లపల్లి మీది నుండి హనుమాన్ వాడకు వస్తుండగా మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఎదుటి వారికి ప్రమాదం జరుగుతుందని తెలిసి కూడా అజాగ్రత్తగా అట్టి వాహనాన్ని నడిపి ఇద్దరు మృతికి కారణమైనాడు. కావున వెంటనే ఫిర్యాది పొదం రాజశేఖర్ దరఖాస్తు మేరకు నిందితునిపై జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ గారు కేసు నమోదు చేసి నిందితుణ్ణి అరెస్ట్ చేసి జైలు కు తరలించినైది.

# పేదల కష్టాలు గుర్తించిన జననేత 'ఆళ్ల గురుప్రసాద రావు' బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం పరితపించిన 'గురు'

## - పార్టీ విస్తరణకు గురుప్రసాద్ చేసిన కృషి మరువలేనిది- నేటి తరానికి గురుప్రసాదరావు ఆదర్శం-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం టౌన్ మే 13 ( తెలంగాణ పత్రిక):పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా ఆళ్ల గురుప్రసాద రావు జననేతగా ఖ్యాతిపొందారని, ఆయన అందించిన నిస్వార్థ సేవల ఫలితంగానే కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు నేత ఆళ్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్లులో లయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు, న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసే ప్రశ్నించే తత్వం నేర్పించారని, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్థంగా పేదలకు న్యాయ సేవలందించాడని, ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మిర్యాల రంగయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లాసమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఆదుసుమల్లి సాయిబాబా, కందుల భాస్కర్, కె జమలయ్య, యూసుఫ్, పద్మజ, రత్నకుమారి, ధనలక్ష్మి, ఫహీం ఖాన్, నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, తూము చౌదరి, దయానంద్, మద్దెల శివకుమార్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్, కుటుంబ సభ్యులు కుమార్తె అరుణ, పి రాధాక్రిష్ణ మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

## నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన





కొత్తగూడెం టౌన్ మే 13 ( తెలంగాణ పత్రిక):తేదీ 13.05.2025, మంగళవారం, సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ %& సిఎస్ఆర్ ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %& సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశా రు. ఈ సందర్భముగా జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ%% సింగరేణి సంస్థ సి%& ఎండి శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా ఈ రోజు ఏడుగురుకి(7) (టికె ఎస్ దానియల్, జి.డి.నీహారిక, కే.భార్గవి, సిహెచ్.స్వాతి, ఎస్.ఓం సాయి కుమార్, బి.శరత్ కుమార్, బి.రామ కృష్ణ) నియామక పత్రాలు అందచే శామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు విద్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి&ఎండి శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్ (పా) శ్రీ కే.వెంకటేశ్వర్లు మరియు ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజీఎం మురళీధర్ రావు, గుర్తిం పు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు,డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఓ కే.వర ప్రసాద్,సీనియర్ అసిస్టెంట్ లు శ్యామ్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ లు సాయి స్వప్నిల్, మౌనిక, సింధు శ్రీ పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని,కులం పేరుతో మోసం చేస్తున్న మహేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

## -బర్రె సుదర్శన్‌డి వి ఎం సి సభ్యులు -కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 13:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఎనమల్ల ఇందిరా ప్రియదర్శిని ని, మల్లాపురం గ్రామానికి చెందిన జీడిమల్ల మహేందర్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితం ప్రేమించి,పెళ్లి చేసుకొని, కొంతకాలం కాపురం చేసి, ప్రస్తుతం కులం పేరుతో దూషిస్తూ, నీవు తక్కువ కులం దానివి, నీవు నాకు వద్దు అని ఇంటినుంచి వెళ్ళి గొట్టిన మహేందర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధితురాలికి న్యాయం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ జీడిమల్ల మహేందర్ రెడ్డి మైనర్ కాదని, అతనికి అన్ని విషయాలు తెలిసికుండే,ఇందిరా ప్రియదర్శిని ని పెళ్లి చేసుకున్నాడని వారన్నారు.దాదాపు రెండు సంవత్సరాలు కాపురం చేసిన తర్వాత, ఇప్పుడు మహేందర్ రెడ్డి కి కులం గుర్తుకు వచ్చిందా అని





వారు ప్రశ్నించారు.అగ్రకుల అహంకారం తో అమ్మాయి జీవితం తో ఆటలాడాలని చూస్తున్న మహేందర్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి,చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇందిరా ప్రియదర్శిని కి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ - 94.6 మంది హాజరు - 12 రోజుల్లో ఫలితాల విడుదల

నంగునూరు, మే 13 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని పాలిటెక్నిక్ డిప్లొమాలోని ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, వ్యవసాయ, పశువైద్య డిప్లొమా కోర్సులలో ప్రవేశం కోసం నిర్వహించిన పాలిసెట్- 2025 సిద్దిపేట జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలోని పరీక్షా కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన పరీక్షకు 94.6 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని పాలిసెట్-2025 సిద్దిపేట, గజ్వేల్ సమన్వయకర్తలు అలుగోజు గోవర్ధన్, సి.హెచ్. కృష్ణారావు తెలిపారు. 12 రోజుల్లో ఫలితాలు విడుదలవుతాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 3,801 మంది పాలిసెట్ కు దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 1,781 మంది బాలురు, 2,020 మంది బాలికలు ఉన్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 3,596 మంది పరీక్షకు హాజరు కాగా 1,678 బాలురు, 1,918 మంది బాలికలు హాజరయ్యారని వివరించారు. సిద్దిపేట పట్టణంలో ఐదు పరీక్షా కేంద్రాలలో బాలురు 1,217, బాలికలు 1,389 కలిపి మొత్తం 2,606 విద్యార్థులకు బాలురు 1,141, బాలికలు1,326 మంది కలిపి



మొత్తం 2,467 మంది పరీక్షలు రాశారని సిద్దిపేట సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ తెలిపారు. గజ్వేల్ పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాలలో బాలురు 564, బాలికలు 631 కలిపి మొత్తం 1,195 మందికి గాను బాలురు 537, బాలికలు 592 కలిపి మొత్తం 1,129 పాలిసెట్ రాశారని గజ్వేల్ పాలిసెట్ సమన్వయకర్త కృష్ణారావు వివరించారు.

# ఖమ్మం 3టౌన్ సిఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన త్రీ టౌన్ ఏరియా ఆటో అడ్డా ప్రెసిడెంట్స్ మరియు డ్రైవర్లు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 13): ఖమ్మం 3 టౌన్ %జ×% గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోహన్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినటువంటి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సిద్దల నగేష్ జిల్లా ఉపాధ్యక్షులు డి మార్క్ జానీ , నగర ప్రధాన కార్యదర్శి ఏ ప్రభాకర్ నగర ప్రధాన కార్యదర్శి %ఆ% రవి నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాంధీ చౌక్ ఉమెన్స్ కాలేజీ అడ్డా ప్రెసిడెంట్ సిహెచ్ రాజు , రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫాం 2 అడ్డా ప్రెసిడెంట్ గణపతి, నయబజార్ అడ్డా మాజీ ప్రెసిడెంట్ బాబు సాహెబ్ ,వంపింగ్ వెల్ రోడ్ అడ్డా ప్రెసిడెంట్ సుధాకర్ , నాగేశ్వరరావు, శ్రీను, తదితరులు.



# జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా సిరిగద్దె దామోదర్

మే 13 (తెలంగాణ పత్రిక) చిన్నశంకరంపేట:మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య అధ్యక్షతన, మెదక్ జిల్లా అధ్యక్షులు సాయి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో మెదక్ లో నూతనంగా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా అధ్యక్షులు సాయి ప్రసాద్ యాదవ్ నేడో పట్టణంలో తెలిపారు. జిల్లా కార్యవర్గంలో చిన్నశంకరంపేట మండల కేంద్రానికి చెందిన సిరిగద్దె దామోదర్ ను చిన్నశంకరంపేట మండల అధ్యక్షుడిగా నియామకమయ్యారు. అలాగే మందాపూర్ గ్రామానికి చెందిన పుట్టి అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా , అంబాజీపేట గ్రామానికి చెందిన ఉపాధ్యక్షుడుగా,మంగలి లక్ష్మణ్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీలో తనను గుర్తించి మండల అధ్యక్ష పదవికి తన నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య, మెదక్ జిల్లా అధ్యక్షుడు సాయి ప్రసాద్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్/ డిపార్ట్మెంట్లలో విధులకు గైరహాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్



కొత్తగూడెం టౌన్ మే 13 ( తెలంగాణ పత్రిక):తేదీ. 14.05.2025 న కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు ఉదయం 09.30 గంటలకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవ త్సరంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైరు హాజరుకు కారణములైన తగు పత్రాలతో ఈ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

## సీపీఐ ఆకునూరు గ్రామ కమిటీ ఏకగ్రీవం



చేర్యాల ప్రతినిధి, మే 13 (తెలంగాణ పత్రిక) భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆకునూరు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పోషబోయిన పరమ శేఖర్, సహాయ కార్యదర్శిలుగా కడుదూరి పుల్లారెడ్డి, బోయిని మల్లేశం, కోశాధికారిగా మీనుగు బాలరాజు, కార్యవర్గ సభ్యులుగా అమరగొండ నర్సింహులు, బూరుగుల వీరయ్య, తోకల వెంకటేష్ యాదవ్, దొమ్మాట వినయ్, కళ్లెం రాములు, గుడిసె మల్లేశం, బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులుగా ఎర్ర అశోక్, ఉడుత మహేందర్, బూర సీత రామయ్య, కోయినేని మహేందర్, కడారి రాజు, కోయినేని వినయ్ కుమార్, కోయినేని యాదయ్య, పుల్లని ప్రకాశం, కడారి సాయిబాబా 21మందితో కమిటీని ఎన్నికున్నట్లు ప్రకటించారు. తమ ఎన్నికకు కృషి చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడిన గోధుమల లారీ....



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 13 :–బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలంలోని దేవుళ్ళ నాయక్ తండ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజస్థాన్ పాసింగ్ గల ట్రాక్ నెంబర్ట ఆర్ జే 20 జి డి 3535ఊ గల 26 టన్ గోధుమ 530 సంచుల లోడ్ ను మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ లోడుతో వెళ్తున్న లారీ దేవుడు నా తాండా నుంచి పుట్టి బిర్జు వరకు డౌన్లోడ్ లో ఉండడం వలన భారీ లోడుతో వెళ్తున్న ట్రక్కు రోడ్డు మధ్యలో ఉన్న డ్రమ్ లను మధ్యలో నుంచి తప్పించే క్రమంలో అదుపుతప్పి రహదారికి అడ్డంగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది పోలీసులు, స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాన్ని సురక్షిత పక్కకు తరలించారు.

## నిరుపేద పెళ్లికూతురుకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

కామారెడ్డి, మే 13 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తల్లిదండ్రులు లేని ముగ్గురు తోబుట్టువులకు పెళ్లిళ్లు పేరంటాలు చేసి పెళ్లి చేసుకోబోతున్న కామారెడ్డి జిల్లా దుగ్గిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన పెళ్లికూతురు బోనగిరి జ్యోతి కి మాజీ కామారెడ్డి శాసనసభ్యులు గంప గోవర్ధన్ 20వేల రూపాయల సహాయం చేయగా మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది. కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొబ్బురి బాపు రెడ్డి పార్టీ గ్రామ అధ్యక్షుడు పాత పండరి,విద్యార్థి నాయకుడు రేగుల సంతోష్, సీనియర్ నాయకులు పర్శరములు తదితరులున్నారు,



# ఎల్లమ్మ చెరువు కట్ట వెడెల్పు పెంచాలి

### - బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు శంకర్ బాబు



హుస్నాబాద్ ప్రతినిధి, మే 13 (తెలంగాణ పత్రిక): హుస్నాబాద్ పట్టణంలోని మీని ట్యాంక్ బండ్ బ్యూటీఫికేషన్ పనులు జరుగుతున్న సందర్భంలో ఎల్లమ్మ చెరువు కట్ట వెడెల్పు పెంచాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట మీద బతుకమ్మ పండుగ వేడుకలు వేలాది మంది మహిళలు, వారి కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఎల్లమ్మ చెరువు కట్ట బ్యూటీఫికేషన్ పనులు జరుగుతున్న సందర్భంలో కట్ట మొత్తం వాటర్ ఫౌంటైన్, పైలాన్, పిల్లర్స్ తో కట్ట ఇరుకుగా మారిందని, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి చివరి వరకు కట్ట వెడెల్పు పెంచుతే ఎదావిధిగా బతుకమ్మ ఆడుకునే సౌలభ్యం, అలాగే మార్నింగ్ వాకింగ్, జాగింగ్ చేసే వారికి కూడా ఇబ్బంది లేకుండా ఉంటుందని, ఏదైనా ఈవెంట్స్ ఉన్న కట్ట పైనా చేసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కట్ట వెడెల్పు పెంచాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, బోడిగే వెంకటేష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్,వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, దొంతరబోయిన సాంబరాజు, బొనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, మోర రమేష్, బీజేపీ పట్టణ నాయకులు బొప్పిశెట్టి సాయికుమార్, పచ్చిమట్ల రాంబాబు, మల్లెత్తుల మహేష్, గడిపే శ్రీధర్, ఉప్పరపెల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ హనుమాన్ మహాయాగం దేశరక్షణకై త్రివిధ దలాలకు కపిరాజు అనుగ్రహం పొందాలని పూజాధిక హెూమాలు



నర్సంపేట మే (తెలంగాణపత్రిక) శ్రీ విశ్వవసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం రోజు సర్వాపురం గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో.. సోమ మంగళ బుధవారం ఈ మూడు రోజు నుండి దేవాలయంలో విశ్వశాంతికై మహా శాస్త్ర తంత్రి కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మశ్రీ కే. ప్రదీప్ కుమార్ తంత్రి దివ్య కరకమలములచే కేరళ సంప్రదాయా ప్రకారం హనుమాన్ యాగం 25 మంది రూత్విక్కులచే ఘనంగా హెూమాధిక పూజ లు నిర్వహించడం ప్రారంభమైంది ఉదయం అంకురార్పన గణపతి హెూమం ఆచార్య వరుణం కళశ పూజ క్షీర దారం, పూర్ణాహుతి అన్నధానం తో మధ్యాహ్న పూర్తి ఐనది, సాయంకాలం దీపారాధన అత్తర్ పూజ భగవత్ సేవ ఆనంతరం వికాస తరంగిణి ఉమ్మడి నర్సంపేట శాఖ, సర్వాపురం మహిళలచే శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగలాషాషనాలతో శ్రీ లలితా సహస్ర నామ పారాయణం విశ్వ శాంతికై హనుమాన్ యాగంలో భాగంగా ప్రజలను కాపాడుతున్న భారతదేశ త్రివిధ దలాలు దేశరక్షణ కై యుద్ధవీరులకు విజయం సంఖల్పించాలని ఆ కపిరాజు అనుగ్రహం యుద్ధవీరులపై ఉండాలని పారాయణం ఘనంగా చేయడం జరిగింది, ఇట్టి ఆధ్యాత్మిక వేడుకల్లో గట్టు నారాయణచార్యులు శ్రీ నరసింహ పారాయణం పూర్తి గా చేశారు కేరళ శ్రీ ప్రదీప్కుమార్ తంత్రి మాట్లాడు తు మూడు రోజులు కొనసాగుతుందని గ్రామం ప్రజలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, కార్యక్రమం లో హనుమాన్ మాలాధారణ భక్తులు, ఇతర సభ్యులు అందరూ యాగ హెూమాది క్రతువులో పాల్గొని అంజన్న స్వామి కృపకు పాత్రలు కావాల్సిందిగా కోరారు..

# నేటి పొదుపే... వృద్ధాప్యంలో జీవనోపాధి.!

### - అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం అన్ని గ్రామాలకు ఆదర్శం - వ్యవస్థాపక అధ్యక్షుడు నరోత్తం రెడ్డి



నంగునూరు, మే 13 (తెలంగాణ పత్రిక): ప్రతి వ్యక్తి తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత పొదుపు చేసుకున్నప్పుడే అది వృద్ధాప్యంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ పురుషుల పొదుపు సంఘం 25 వార్షికోత్సవం ప్రస్తుత అధ్యక్షుడు పబ్బ అనంత రాజయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సందర్భంగా నరోత్తమ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాల నిండిన పురుషులు ఎంతో కొంత పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలనే ఉద్దేశంతో 2000 సంవత్సరంలో పురుషుల పొదుపు సంఘాన్ని ప్రారంభించామన్నారు. మనిషి ఒక్కంటికి నెలకు 50 చొప్పున 46 మంది కలిసి ఒక సంఘం గా ఏర్పాటు చేసుకొన్నామన్నారు. ఇదే సంఘం 2025 సంవత్సరం మార్చి నాటికి 324 మంది సభ్యులతో పొదుపు రూ. 1.16 కోట్లకు చేరిందన్నారు. ఈ సంఘం పరిసర ప్రాంత గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. పాతిక సంవత్సరాల నుండి అంచలంచెలుగా ఎదిగిన పొదుపు సంఘంలో జరిగిన లావాదేవీలపై చర్చించి వచ్చే సంవత్సరం అంచనాలు వేసుకొని ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. గత 25 సంవత్సరాలలో వాటినే నెల నెల ఒకరికి ఒకరు అప్పు రూపంలో తీసుకుంటూ సభ్యుల డబ్బులతోనే స్వంత భవనం ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. నేటి కాలాన్ని కనుగుణంగా కంప్యూటర్ ద్వారా లావాదేవీలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పొదుపు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది పరిసర ప్రాంత గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘం ప్రథమ సభ్యుని ఖాతాలో 25 సంవత్సరాలలో దాదాపు రూ.50 వేల నిలువ అయినట్లు తెలిపారు. సమావేశం అనంతరం సంఘానికి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా చంద్రారెడ్డి తోపాటు 11 మంది పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, బెజుగామ రాములు, బందారం సూరయ్య, సునంద రెడ్డి, నరసింహారెడ్డితో పాటు పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు. పాతిక వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం స్థాపించిన అధ్యక్షుడు బూసి రెడ్డి నరోత్తం రెడ్డిని, అప్పటి నుండి నుండి నేటి వరకు అధ్యక్షులుగా కొనసాగిన వారిని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించి సమావేశంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# సింగారం పంచాయతీలో తాగునీటి ఇక్కట్లు గుక్కెడు నీటికోసం సాయినగర్ వాసుల విలవిల

### - వారంరోజులుగా నిలిచిపోయిన మిషన్ భగీరథ నీటి సరఫరా - ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మరిసిన పంచాయతీ అధికారులు- ప్రత్యేకాధికారి రారు.. పట్టించుకోరు- తక్షణమే అధికారులు మంచినీటి కష్టాలు తీర్చాలి- సామాజిక కార్యకర్త కర్నె రవి



పినపాక,, మే 13(తెలంగాణ పత్రిక) మండు వేసవిలో మండలంలోని సమితి సింగారం పంచాయతీలోని సాయి నగర్ వాసులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,బిందెడు నీటి కోసం మహిళలు అష్టకష్టాలు పడుతు సుదూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకుని దాహార్తి తీర్చుకుంటు న్న అధికారులు మాత్రం చలనం కనిపించలేదని సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి అధికార తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గత వారం రోజులుగా మిషన్ భగీరథ పథకం ద్వారా అందించే మంచినీటి సరఫరా నిలిచిపోయి సాయి నగర్ వాసులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న వారి నీటి కష్టాలను తీర్చడంలో అధికారుల పూర్తిగా వై పల్యం చెందారని విమర్శించారు. కనీసం సింగారం పంచాయతీ ప్రత్యేక అధికారి కానీ,మిషన్ భగీరథ అధికారులు కానీ, మండల పంచాయతీ అధికారి కానీ ప్రజల మంచినీటి కష్టాలను పట్టించుకున్న పాపాన పాపాన పోలేదని అన్నారు. ప్రత్యామ్నాయంగా మంచినీటిని ట్యాంకర్ల ద్వారా అందించడమే అధికారులు మర్చిపోయారని ఆరోపించారు. నీళ్ల కోసం పనులు మానుకొని రాత్రింబవళ్లు పడి గాపులు కాయాల్సిన పరిస్థితి గ్రామంలో నెలకొన్నదన్నారు. దినంలో నల్లాలు ఎప్పుడొస్తాయో తెలియక రాత్రింబవళ్లు నీళ్ల కోసం పనులు మానుకొని పడిగాపులు కాస్తున్నా ప్రజలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఏ ఒక్క అధికారి కానీ సాయి నగర్ వాసుల నీటి గోస ఎందుకు తీర్చడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో సతమాతమవుతున్నా, పంచాయతీ అధికారులు మాత్రం తమకేమీ పట్టవు అన్నట్టు వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ను పట్టించు కోవాల్సిన ప్రత్యేక అధికారికి ఫోన్ చేసినా కనీసం సందించడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు రవి తెలిపారు. గ్రామానికి పుష్కలంగా నీరు అందించే అవకాశం ఉ న్నా.. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నార న్నారు. ఇప్పటికైనా జిల్లా అధి కారులు స్పందిచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో ప్రజలతో కలసి పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి అందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి సీఎం అని మరిచి మాట్లాడుతున్నారు



సంగారెడ్డి మే 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి మాణిక్యం.... సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిని అని మరిచిపోయి మాట్లాడుతున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నెలకు 20,000 కోట్లు ఆదాయం వస్తుంటే దివాళ తీసింది అని ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంక్షేమం నీళ్ల సంక్షోభం, మరి ధాన్యాలను కొనడం సంక్షోభం అకాల వర్షాలు పడుతుంటే వరి ధాన్యాల నుడిశపెట్టి మాత డబ్బులు లేవు ఎవరు ఇచ్చే వాళ్ళు లేరు అని తిరుగుతుంటే అది సీఎం పదవి కాదని మరిచిపోయి మాట్లాడుతున్నారని సిద్ధ ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంక్షేమం మొత్తము సంక్షోభంలో ఊరుకో పోయిందని కేసీఆర్ ఇచ్చిన పథకాలను సగం ఇస్తే సరిపోతుందని ఆయన డిమాండ్ చేశారు. ఏది ఇవ్వకుండా నాతో పైసలు లేవు డబ్బులు లేవు అని తిరగడమే ఢిల్లీకి హైదరాబాదుకు ఢిల్లీకి హైదరాబాద్ ఆయన ముఖ్య ఉద్దేశం ఏమిటో చెప్పకుండా రైతులను కష్టాల్లో నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల ఉసురు తగిలి తప్పకుండా దీనవ్యవస్థలో పడతారని రైతుల కన్నీరు పెట్టినవారు ఎవరు ముందుకు రాలేరని ఆయన తెలిపారు. అలాగే ముసలి వాళ్లు పెన్షన్ లేక అల్లాడుతున్నారు వాళ్లకు నెలనెలా ఇయ్యవలసిన పెన్షన్ ఎప్పుడు వస్తుందో తెలువక ఎదురుచూసే పరిస్థితి వచ్చింది. జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని చెప్తుంటే మరి అందరూ మంత్రులు హెలికాప్టర్లలో ఎలా జరుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.

## ఐకేపి కేంద్రాలను సందర్శించిన ఎమ్మార్వో శ్రీనివాస్ రావు



నూతనకల్,మే14,(తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలంలో మాచనపల్లి, పెద్దనెమల మరియు నూతనకల్ ధాన్యపు కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ శ్రీనివాస్ రావు సందర్శించారు.మాచనపల్లి ధాన్యపు కొనుగోలు కేంద్రంలోని వేల్పుల చిన్న నరసయ్య గారి ధాన్యము సూర్యాపేట కి తరలించుటకు ట్రాక్టర్లో నింపి కేంద్రం వద్దనే 25 %శ్రీం% ఉన్నది. కేంద్రం వారిని వివరణ కోరగా తన నెంబరు సీరియల్ నెంబర్ 30 ఉన్నదని, ఇప్పటివరకు పదిమంది రైతుల ధాన్యమును సీరియల్ ప్రకారం కాంటా వేసినట్లుగా తెలిపినారు. కావున మండలంలోని అన్ని ధాన్యపు కొనుగోలు కేంద్రం వారిని సీరియల్ నెంబరు ప్రకారం తరలించుటకు మరియు తాలు లేకుండా ధాన్యమును ఎగుమతి చేయలని కోరారు.ఈ కార్యక్రమం లో రైతులు, ఐకేపి నిర్వాకులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే చేత పంపిణీ కార్యక్రమం

నూతనకల్, మే 14(తెలంగాణ పత్రిక)నూతనకల్ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తేదీ 14.5.2025 న ఉదయం 11.00 గంటలకు తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు చే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, మండల అధికారులను , మాజీ ప్రజాప్రతినిధులు మరియు పత్రికా మిత్రులు హాజరు కాగలరని తహసీల్దార్ శ్రీనివాస్ రావు ప్రకటనలో తెలిపారు

# మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలి

గంగాధర మే 13 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయాలను శాసించే శక్తిగా ఎదగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు. మంగళవారం గంగాధర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో సుమారు 28 లక్షల మున్నూరు కాపులతో 18% తో బీసీల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో 13.5 ఐదు శాతంగా పేర్కొంది. మొదటి స్థానంలో ఉన్న మున్నూరు కాపులను ఐదవ స్థానంలో ఉ న్నట్లు చూపించిందన్ని పేర్కొన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వం లో అన్ని కుల సంఘాలకు నిధులు కేటాయించిన అప్పటి ప్రభుత్వం మున్నూరు కాపులకు ఒక్క రూపాయి కేటాయించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొసైటీని మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ, గ్రామస్థాయి నుండి మున్నూరు కాపు సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పూర్తి చేసి, రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. మున్నూరు కాపుల బలాన్ని చాటడం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసేలా, కార్పొరేషన్కు ప్రభుత్వాలు నిధులు కేటాయించేలా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్, సంఘం రామడుగు మండల అధ్యక్షుడు పూదరి తిరుపతి, టిఎంకే జేయు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల బుచ్చి రాములు, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సంఘం సభ్యులు మడ్లపల్లి గంగాధర్, మాడిశెట్టి జనార్ధన్, అమీరిశెట్టి భూమ్ రెడ్డి, గంట కిషన్, చిందం రమేష్, ఆకుల అంజయ్య, జారతి సత్తయ్య, సామంతుల శ్రీనివాస్, దొడ్ల ఎల్లారెడ్డి, చిరుత శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ - సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ - ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన - పామ్ ఆయిల్ తోటల పరిశీలన







నంగునూరు, మే 13 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పామ్ ఆయిల్ తోటలను మంగళవారం పరిశీలించారు. అక్కెనపల్లి గ్రామానికి చెందిన తిప్పని నాగేందర్ పామ్ ఆయిల్ తోటను సందర్శించారు. పంట దిగుబడి ఎలా వస్తుంది, సాగులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు నివృత్తి చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఫామ్ ఆయిల్ సాగులో భాగంగా రైతులకు ఎరువులు, నిర్వహణ ఖర్చులు సకాలంలో అందుతున్నాయా అని ప్రశ్నించారు. పంట సాగులో తీసుకోవాల్సిన మెళకువలను ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యానవన అధికారులకు అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ సూచించారు. నంగునూరు మండలంలో పామ్ ఆయిల్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం నర్మెటలో చివరి దశలో ఉందని తదనుగుణంగా నంగునూరులో ఫామ్ ఆయిల్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఫామ్ ఆయిల్ సాగును పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డీపీవో దేవికీదేవి, తహశీల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఉద్యానవన శాఖ అధికారులు భాస్కర్, నితీశ్, ఏవో గీత, ఇంచార్జీ ఎంపిఓ ప్రభాకర్ రావు, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, రైతులు నాగేందర్, కిష్టయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉండాలి...

రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ దేవికి దేవి, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ ఈఈ శంకర్ లతో కలిసి మంగళవారం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లకు చెందిన రికార్డులను పరిశీలించారు. నంగునూరు మండలంలో రాజీవ్ యువ వికాసం కింద ఎన్ని దరఖాస్తులు స్వీకరించారని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మప్ప, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ మౌనిక, ఇంచార్జీ ఎంపిఓ ప్రభాకర్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ...

నంగునూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదన కలెక్టర్ గరిమా అగర్వాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ గది, లేబర్ గది, రోగుల గదులు, ల్యాబ్ లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. రోజు వారీగా ఓపీ, వైద్య సేవలను ఎలా అందిస్తున్నారని అడిగారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆకస్మిక తనిఖీ చేసే సమయంలో ల్యాబ్ గదికి తాళం వేసి ఉండడంతో ఎందుకు తాళం వేశారని వైద్యాధికారిని నిలదీశారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. నంగునూరులో 50 పడకల ఆసుపత్రిని నిర్మించినప్పటికీ ఎప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండడం లేదని, సరైనా వైద్యం అందక రెండు రోజుల క్రితం ఒక వ్యక్తి ప్రాణాలను కోల్పోయారని బిజేపి మండల అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఆసుపత్రిలో ఈసీజీ సేవలు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. డిపీవో దేవికి దేవి, ఎంపీడీవో లక్ష్మప్ప, ఇంచార్జీ ఎంపీవో ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ ఉన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రం తనిఖీ...

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు ఎంత మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశారని, ఎంత మంది రైతుల ఖాతాలో డబ్బులు వేశారని ఐకేపీ ఏపీఎం మహిపాల్ ను ఆరా తీశారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రంగు మారుతోందని, మొలకెత్తుతోందని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లర్లకు పంపి ట్రక్కు షీట్లను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో గానీ, డబ్బులు జమ చేసే విషయంలో గానీ నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. డీపీవో దేవికి దేవి, తహశీల్దార్ సరిత, ఏవో గీత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఇంచార్జీ ఎంపీవో ప్రభాకర్ రావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ పయ్యావుల లింగం, రైతులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మే,13, తెలంగాణ పత్రిక:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది.ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు.. అలాగే జరుగుతాన్న పరిణామాలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా సూచించారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువుల సంరక్షణ కేంద్రం ప్రారంభం



హుజురాబాద్ మే 13 (తెలంగాణ పత్రిక)జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిశువుల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,ఆసుపత్రి సుపరిండెంట్ శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అప్పుడే పుట్టిన బిడ్డను వద్దనుకునేవారు నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన చెత్తకుప్పలలో పడవేయకుండా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఉయాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాలు ఉండవని, ఊయాలలో వేసిన వారి పై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునేవారు 9490881098 నంబర్ కు సమాచారం ఇవ్వొచ్చని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమములో సంక్షేమ అధికారి సరస్వతి,డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ చందు,ఆసుపత్రి సుపరిండెంట్ శ్రీకాంత్, సిడిపిఓ సుగుణ, డిసిపిఓ పర్వీన్, సూపర్వైజర్లు శాంతా,తిరుపతి ,రమేష్ ,సరళ ,రమేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల విద్యాలయంలో ప్రవేశాలు పొందగలరు

### - మండల విద్యాశాఖాధికారి నర్సయ్య.

దుబ్బాక ప్రతినిధి, మే13(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ (2025-26) విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంగళవారం మండల విద్యాశాఖధికారి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ఒకేషనల్ విభాగంలో ఎంపిహెచ్ డబ్ల్యూ గ్రూప్లో 40 సీట్లు, సీఈసీ లోనూ 40 సీట్లు అందుబాటు లో ఉన్నాయన్నారు.ఈ నెల 30.05.2025 చివరి తేదీ లోగా ప్రవేశం పొందాలన్నారు. ప్రవేశం కొరకు పదవ తరగతి ఆన్లైన్ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్, 2పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లతో ఎలాంటి రాత పరీక్ష లేకుండా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ లు 7893163472, 9948313001.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ యశ్వంత్ వివాహానికి సీఎంకు ఆహ్వానం



తుర్కయంజాల్ మున్సిపాలిటీ మే 13 (తెలంగాణ పత్రిక):-ఈ నెల 23న జరగబోయే టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు(మాజీ సర్పంచ్) కొత్త కురుమ మంగమ్మ గార్ల కుమారుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొత్తకుర్మ యశ్వంత్ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో ఆహ్వానించారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పెళ్లికి తప్పకుండా వస్తాన్నని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

గంగాధర మే 13 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో కనకట్ల శిరీష అనే మహిళ కనిపించకుండా పోయినట్లు తండ్రి, పిల్లి బాబు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు స్టేషన్ ఇన్చార్జి ఎస్సై స్వాతి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 10 వ తారీకు రాత్రి 7 గంటల సమయంలో కనకట్ల శిరీష అల్లుడు మహేష్ డబ్బుల విషయంలో గొడవ పడ్డారని మరుసటి రోజు ఉదయం ఉప్పర మల్యాల బస్టాండులో నిలబడి ఉన్న శిరీష ను తండ్రి , భర్త ఆమెను చూసి ఎటు వెళ్తున్నావు అని అడగగా గంగాధర వెళ్ళి సామాను కొనుక్కొని వస్తానని చెప్పి వెళ్లిన శిరీష మళ్ళీ తిరిగి ఇంటికి రాలేదు అని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## జోరుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న బ్రిడ్జిల కాంట్రాక్టర్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 13 : రాజాపేట మండలంలో బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ అక్రమ ఇసుక రవాణా యదెచ్చగా కొనసాగిస్తున్నారు.గతంలో అనేకమార్లు రైతులు సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం బృందం రెవెన్యూ పోలీసు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం కు వెళ్లి ఆందోళన చేశారు.ప్రత్యేక టిప్పర్లు జెసిబిలుతో ఇతర ప్రాంతాలకు యదేచ్ఛగా తరలించారని అడ్డుకున్న ఫలితం లేకుండా పోయిందని ఇలాంటి కేసులు నమోదు కాలేదన్నారు. వాహనాలను అడ్డుకొని ఆందోళన చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రైతులు సిపిఐ నాయకులు ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తన ఉందని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బేగంపేట బ్రిడ్జి దగ్గర కాంట్రాక్టర్ ఇసుక తవ్వకాలు ఇష్టం వచ్చినట్టుగా ఉండడంతో బ్రిడ్జికే ప్రమాదకరంగా మారిందని బేగంపేట వాసులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు కూడా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. పొట్టిమర్రి వాగు సమీపం నుండి బ్రిడ్జి నిర్మాణం కోసం తొలగించిన ఇసుకను పక్కనే డంపు చేసి అర్ధరాత్రి దొంగ చాటుగా కాంట్రాక్టర్లు తరలించారు.లక్షల రూపాయల విలువైన ఇసుకను ఇతర ప్రాంతాలకు ఇసుకను పంపి కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకున్నారు. ఈ విషయంపై సదరు కాంట్రాక్టర్లకు ఫోన్ చేయగా స్పందించలేదు అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణాల వద్దకు వెళ్లగా ఎవరు అందుబాటులో లేకపోవడంతో సరైన సమాధానం లభించలేదు.ఇసుక తరలించిన కాంట్రాక్టర్ల పై కేసులు నమోదు చేసి,వాల్టా చట్టం ప్రయోగించి భారీ జరిమానా విధించాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం రైతులు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సంగారెడ్డి పట్టణంలో ఐబి, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 13:ఈ కార్యక్రమానికి హరైన టిజి.ఐ.ఐ.సి చైర్మెన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఐఎయస్, వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రద్దీని అదిగమించి, ప్రజల సురక్షిత ప్రయాణానికి సంగారెడ్డి ఐబి, పోటిరెడ్డిపల్లి ప్రధాన కూడళ్లలో అధునిక సాంకేతికతతో కూడిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఈ రోజు తేది:13.05.2025 నాడు గౌరవ వైద్య ఆరోగ్య శాఖ సిలారపు దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినా, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంగాన చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎ.ఎన్.పి.ఆర్. సిసి కెమెరాల ద్వారా గుర్తించి ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ఆధునిక సాంకేతికత కలిగి 24l7 పనిచేస్తాయని, అత్యవసర సమయాలలో సిగ్నల్స్ మార్పు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ సుమన్, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



మల్లాపూర్ మే 13 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలోని ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నటువంటి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పలు రికార్డులను, మరియు ట్యాబ్ డాటా ఎంట్రీని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు కలిగిన మరియు శుద్ధి చేసిన ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు సరఫరా చేసి ట్యాబ్ డేటా ఎంట్రీ త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకి సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి, డి ఎం జితేందర్, తహసీల్దార్ వీర్ సింగ్, డీటీ శ్రీనివాస్, సివిల్ సప్లయ్ డిటిఉమాపతి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దేవరాజ్, క్లస్టర్ కోఆర్డినేటర్ రమేష్ కొనుగోలు కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు




మే 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి నిన్న రాత్రి గోవింద పల్లె చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో బసంత్ ఠాకూర్ ,తండ్రి బల్ సింగ్ వయస్సు 29 బస్తర్ ఛత్తీస్గఢ్ అను వ్యక్తి 550ఎంజి/100ఎంఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్.ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## మెరిసిన రామానుజన్ సీబీఎస్ఇ స్కూల్



ధర్మసాగర్ మే 13 (తెలంగాణ పత్రిక):హనుమకొండ పట్టణంలోని శ్రీరామానుజన్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం సి బి ఎస్ ఈ బోర్డు ప్రకటించిన ఫలితాలలో లక్ష్మీ ప్రియకు 500 మార్కులకు గాను 389 మార్కులు ఆర్యన్ కు 380 మార్కులు బిట్టు నాయక్ కు 375 మార్కులు వర్షినికి 369 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా పాఠశాల మిగతా విద్యార్థులు 300 పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. సబ్జెక్టు వైస్ గా మార్కులు సాధించిన విద్యార్థుల్లో తెలుగులో 90 ఇంగ్లీషులో 86 మ్యాస్ 80 సైన్స్ లో 81అలాగే సోషల్ లో 81 మార్కులు సాధించి రామానుజన్ స్కూల్ టాపర్ గా నిలిచారు.

## వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ రేగు మల్లేశం ధనలక్ష్మి దంపతులు దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 12. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామ ఉపసర్పంచి గ్రామ అభివృద్ధి ప్రదాత రేగు మల్లేష్ ధనలక్ష్మి గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.



## కన్నుల పండుగగా జరిగిన

# శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం

### - వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 13:కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

# బోధనా వ్యూహాలు మెరుగుపరుచుకోవాలి

### - కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి మే 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ఉపాధ్యాయులు తమ బోధనా వ్యూహాలను నిరంతరం మార్చుకోవడం ద్వారా గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించవచ్చునని కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ అన్నారు మంగళవారం సదాశివ నగర్ లో మాడల్ స్కూల్లో జరుగుతున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయు ల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ను సందర్శించి , ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. తరగతి గదిలో ఇంగ్లీష్ సమాచార నైపుణ్యాలు పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు అప్డేట్ అవుతూ బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ విద్యాసంవత్సరం జిల్లాలోని 27 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా విద్యాబోధనను ప్రారంభించామని ఆయన తెలియ చేశారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, కోవిడ్ తర్వాత విద్యార్థులలో తగ్గిన విద్యా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని ఆయన అన్నారు ఉల్లాసవంతమైన విద్యాబోధన ద్వారా విద్యార్థులను తరగతి గది వాతావరణానికి అలవాటు చేయవచ్చు నని చెప్పారు. రాబోయే విద్యాసంవత్సరం లో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆయన కోరారు . ప్రభుత్వం వేసవి సెలవులలో అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వినియోగించుకొని జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణు గోపాల్ సదాశివ నగర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ యోసేఫ్ స్థానిక మండల రెవెన్యూ అధికారి, స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్లు శ్రీనివాస్,అనిల్ కుమార్, శివరంజని చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కార్యాలయం వద్ద షేర్ టెక్నాలజీ తో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం తీరును పరిశీలించి నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అనంతరం పాక్స్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, కేంద్రంలో వసతి సౌకర్యాలు కల్పించాలని, అకాల వర్షాలు పడే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్ లను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా భూగర్భ జల అధికారి సతీష్ యాదవ్, తహసీల్దార్ గంగా సాగర్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,మే 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇంటర్ మీడియట్, పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుండి 29 వరకు 30 కేంద్రాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లో 5088 మంది విద్యార్థులు మొదటి, 3873 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు 3.6.2025 నుండి 6.6.2025 వరకు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక కేంద్రంలో నిర్వహించ డం జరుగుతుందన్నారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులు 3 కేంద్రాల్లో 695 మంది విద్యార్థులు తేది 3.6.2025 నుండి 13.6.2025 వరకు ఉదయ. 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పరీక్షల నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించుకోవాలని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్. ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీకలు జరిగే కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, పరీక్ష కేంద్రాల్లోకి ఎవరిని కూడా సెల్ఫోన్ అనుమతించబోమని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అత్యవసర మెడికల్ కిట్, ఒఆర్ఎస్ పాకెట్లుతో పాటు ఎఎన్ఎం లను నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వివిధ గ్రామాల,ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానుకూలంగా బస్సులను ఆయా రూట్లలో నడిపించాలని తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ సిబ్బందిచే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆన్సర్ పేపర్ల బండిల్స్ లను నిర్దేశిత ప్రాంతాలకు పోస్టు ద్వారా పంపేందుకు పోస్టల్ శాఖ సహకరించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన టీచర్ లను ఇన్విజిలేషన్ విధులకు హాజరయ్యేందుకు డిప్యూటీ చేయాలని తెలిపారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సలాం, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు



హుజురాబాద్ మే 13 (తెలంగాణ పత్రిక):బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన ఉత్సవాలను జమ్మికుంట పట్టణ బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో (బొమ్మల గుడి) బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పేదలకు భోజన వితరణ చేయడం జరిగింది. అనంతరం పట్టణ బిజెపి కార్యకర్తలు కొత్తపల్లి లోని స్పందన అనాధా ఆశ్రమం లో అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జీడి మల్లేష్ మాట్లాడుతూ సంపత్ రావు చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకున్నాడ ని తెలిపారు. చదువుకునే రోజుల్లో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసి, అనంతరం బిజెపి పార్టీలో చేరి బిజెవైెమ్ జమ్మికుంట మండల అధ్యక్షులుగా, బిజెపి మండల అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేసాడని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా మరియు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడని , పార్టీ చెప్పిన పనిని బాధ్యతగా, క్రమశిక్షణతో నిర్వహించే వ్యక్తి సంపత్ రావు అని జీడి మల్లేష్ కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా వుండే నాయకుడు సంపత్ రావు అని,అతను ఎంతో మంది కార్యకర్తలకు స్ఫూర్తి అని కితాబిచ్చాడు. రాబోయే రోజుల్లో సంపత్ రావు ఆయురారోగ్యాలతో ఉండి, కార్యకర్తలకు మరింత సేవ చేసే విధంగా భగవంతుడు అండగా ఉండాలని మల్లేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీడి మలేష్, పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటుకల సర్పపా, తూడి రవిచంద్ర రెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివ కుమార్, పత్తి జనార్దన్ రెడ్డి, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, కొండ్లె నాగేష్, ముకుంద సుధాకర్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, యం సాని సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిబంధనలు లేకుండా అందరికీ అమలుపరచాలి

కామారెడ్డి ,మే 13 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిబంధన లేకుండా అందరికీ మంజులయ్యే విధంగా సాధించాలని కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి డిమాండ్ చేశారు రామారెడ్డి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడగెల శ్రీనివాస్ తో కలిసి మంగళవారం మాట్లాడడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ అనే పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీపై ఇవ్వడం జరుగుతున్నదని అందరిని అప్లై చేసుకోవాలని చెప్పడం జరిగినది అందరూ ఆశతో వ్యయా ప్రయాసలకు ఓర్చుకొని అప్లై చేసుకోవడం జరిగినది అప్లై చేసుకున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వము ఎవరికైతే సిబిల్ స్కోర్ ఉంటేనే వారికి ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరుగుతుంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో కానీ పట్టణ ప్రాంతాలలో కానీ చాలామంది స్కీముకు అర్హత కోల్పోవడం జరుగుతుంది స్కీము అమలుపరిచే ముందు సిబిల్ ఉన్నవాళ్లే అప్లై చేసుకోవాలని చెప్తే అలానే చేసుకునేవారు కానీ చేసుకున్న తర్వాత కండిషన్స్ పెడుతూ సభ్యుల సంఖ్యను తగ్గించే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నది కావున అప్లై చేసుకున్న అందరికీ రాజీవ్ యువ వికాసము అందించాలని కోరడం జరుగుతుంది లేనిపక్షంలో రాబోయే రోజులలో మిమ్మల్ని ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ల్యాగల మైపాల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్దేవ్ అంజన్న మరియు డాక్టర్ సుధాకర్ లింగం పూసల లింగం సంపత్ కిషన్ గౌడ్ లో పాల్గొన్నారు

# నూతన టి వై జె ఎఫ్ జహీరాబాద్ అధ్యక్షుడుని ఎన్నిక

## టి వై జె ఎఫ్ అధ్యక్షుడుగా చెలిమేడ అనిల్ కుమార్





జహీరాబాద్ ప్రతినిధి మే 13 (తెలంగాణ పత్రిక) జర్నలిస్టు వృత్తి బాధ్యత గల వృత్తి అని ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని రాష్ట్ర టి వై జె ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగులు జితేందర్ రావు అన్నారు. హైదరాబాద్ లోని రాష్ట్ర టీ వై జె ఎఫ్ ఆఫీసులో నిర్వహించిన ముఖ్య సమావేశంలో డాక్టర్ జితేందర్ రావు అధ్యక్షతన జహిరాబాద్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన (టి.వై.జె.ఎఫ్) అధ్యక్షుడు కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన చెలిమేడ అనిల్ కుమార్ ను టి.వై.జె.ఎఫ్ ఉపాధ్యక్షుడిగా ఝరాసంగం మండలం కమల్ పల్లి గ్రామానికి చెందిన నాగేష్ నూ రాష్ట్ర టి వై జె ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు నియమిస్తున్నట్లు తెలపడం జరిగింది త్వరలోనే జహీరాబాద్ టీ వై జె ఎఫ్ మిగతా శాఖలను అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కలిసి నియమించుకోవాలని రాష్ట్ర టి వై జె ఎఫ్ అధ్యక్షుడు కోరడం జరిగింది చెలిమేడ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జహీరాబాద్ నియోజకవర్గ టీ వై జె ఎఫ్ అధ్యక్షుడిగా నాకు ఇంత పెద్ద బాధ్యత చెప్పినందుకు రాష్ట్ర టీ వై జె ఎఫ్ అధ్యక్షులకు డాక్టర్ తనుగుల జితేందర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు

# వేములవాడ రాజన్న ఆలయం మూసివేత ఇప్పట్లో లేనట్లే

### - రాజన్న ఆలయంపై వస్తున్న వదంతులను నమ్మకండి-మీడియా సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి.



వేములవాడ, మే,13, తెలంగాణ పత్రిక. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ ఏర్పాట్లపై ఆలయ ఈవో వినోద్ రెడ్డి మీడియా సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. వచ్చేనెల జూన్ 15న ఆలయం మూసి వేస్తున్నట్లు వస్తున్న వదంతులను ఎవరు కూడా నమ్మవద్దని, అది కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కొట్టి పారేశారు. రాజన్న ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడితే ముందుగా వచ్చేటటువంటి భక్తులకు భీమేశ్వర ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతులు, దేవాదాయ ధర్మదాయ శాఖ సలహాలు సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే కృషితో ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతామన్నది మరికొద్ది రోజుల్లోనే మీడియా ముందు స్పష్టత ఇస్తామని ఆయన వ్యాఖ్యానించారు.

## ఈటెల దిష్టిబొమ్మను దగ్ధం

# చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



హుజురాబాద్ మే 13 (తెలంగాణ పత్రిక)హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని వారు కేసీఆర్ పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీ లోకి మారి బాగా మాసిన బురద బట్టలు వాషింగ్ మిషన్ లో వేస్తే ఎలా తెల్లబడతాయో బిజెపి పార్టీలో మారిన తర్వాత నేను అలానే ఉన్నాను అని భ్రమ పడుతున్న.... నాపైన ఎటువంటి అవినీతి మరకలేదు అని నేడు రాష్ట్ర అభివృద్ధికి గడిచిన కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో గాడిది గుడ్డు సున్నా ప్రవేశపెడుతోంది తెలంగాణ ప్రజలు గమనిస్తున్న తీరును వారు ఎలా మభ్య పెట్టాలో తెలియక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మరొక మారు ముఖ్యమంత్రి పై గాని రాష్ట్ర మంత్రులపై గాని అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే మా యూత్ కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని రోడ్ల మీద తిరగకుండా చేస్తామని హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లురి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్ బన్నీ, సంపత్, ఏనుగుల బన్నీ, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది

### జిల్లా సమితి సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




కొత్తగూడెం టౌన్ మే 13( తెలంగాణ పత్రిక):జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు, కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోనే తాటపల్లి రెసిడెన్సీలో మంగళవారం జరిగిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయాధిపతులు మొదలు బూర్జువా పార్టీలు, మతోన్మాదులు సైతం సాధ్యమవుతుందన్నారు. సిందూర్ యుద్ధంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలపై గగ్గోలుపెట్టిన కాశాయిముఖా ట్రంప్ సూచనతో యుద్ధం ఆపేస్తే నోరుమీదపరెందుకని ప్రశ్నించారు. దేశ పాలన ట్రంప్ కనుసన్నల్లో నడుస్తోందని ఆరోపించారు. పెహల్గాం యాత్రికుల చావు, ఉగ్రదాడిని ఎన్నికల్లో సీట్లు పెంచుకోవడానికి మాత్రమే మోడీ ఉపయోగించుకున్నాడని, దేశంపై ప్రేమ కాదన్నారు. దోపిడీ వర్గాలు వున్నంతకాలం, సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల్లో అడుగిడిన సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీలో సీపీఐ వందేళ్ల జెండా ఎగిరే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రెండు నెలల్లో శాఖా, మండల మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మిరియాల రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న పలువురిపై కేసు నమోదు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:13గంజాయి విక్రయిస్తున్నపలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్డీపీఎస్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమవారం రాత్రి ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం నిర్వహించిన తనిఖీల్లో వేల్పూర్ గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న యాళ్ల రిశ్వంత్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 750 గ్రా. గంజాయిని, బైకు, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆర్మూర్ పట్టణంలో సోదాలు నిర్వహించి షేక్ సమీర్, షేక్ కలీం అనే వ్యక్తుల నుంచి 2.3 కిలోల గంజాయిని, రెండు బైకులు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ



దాడుల్లో సీఐ వెంకటేష్, ఎస్సై నరసింహ చారి, సిబ్బంది భూమన్న, గంగారం, విష్ణు, సాయి కుమార్ పాల్గొన్నారు.

## టి.డి.పి చిన్నంబావి మండల నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షుడుగా ఎం.డి హస్నోద్దీన్**

వనపర్తి జిల్లా,మే13 చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక:చిన్నంబావి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ తాలూకా అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడిగా ఎం.డి హస్నోద్దీన్,ఉపాధ్యక్షుడిగా పరమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు గా బి.రమేష్ సింగ్,ఎస్.బాబు,కార్యనిర్వాహక కార్యదర్శులుగా



ఆడేం వెంకటస్వామి,బోయ కాశీం,భాను,కార్యదర్శులు చంద్రయ్య,సాయిబాబు,కోశాధికారిగా జీపు కృష్ణయ్య,తదితరులను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు హస్నోద్దీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేదలకు ఎలాంటి అన్యాయం జరిగినా పార్టీ తరపున పోరాడతామని బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ మాత్రమే సరైన న్యాయం చేకూరుస్తుంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని వ్యక్తికి బిజెపి పట్టణ అధ్యక్ష పదవి

**- నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని పట్టణ ప్రధాన కార్యదర్శి శిరస్వాల్ ప్రకటన**

సిరిసిల్ల టౌన్ మే 13తెలంగాణ పత్రిక బిజెపి పార్టీలో పని చేయడమే ఎంతో గర్వకారణంగా పనిచేస్తున్న తమకు కొందరు తమ అవసరాలను తీర్చుకోవడానికి పార్టీలో చేరుతున్నారని బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కైలాస్ సిరస్వాల్ అన్నారు. సిరిసిల్లలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో శిరస్వాల్, ఎనగంటి నరేష్, బిజెపి నాయకులు మహేష్ ని అనిల్, దీకొండ మహేందర్, కోడం బాలకిషన్, బొడ్డు సురేష్, దూడం సురేష్, దొంతరవేణి మనోజ్ గౌడ్, వాసాల రాజశేఖర్, విక్రమ్, భాను, అనిల్, నరేష్ లతో కలిసి మాట్లాడారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు ఎన్నిక కోసం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన స్థానిక ఆర్యవైశ్య భవనంలో 13 మంది నామినేషన్ వేశారన్నారు. నామినేషన్ వేసిన వారి వయస్సు 45 ఏళ్ల లోపు ఉండాలని నిబంధన ఉండడంతో ముగ్గురి నామినేషన్ తిరస్కరించారన్నారు. మిగతా కొంతమంది ఎన్నిక నిబంధనల ప్రకారం అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. వారిలో ఏ ఒక్కరిని కూడా గుర్తించకుండా నామమాత్రపు నామినేషన్లు స్వీకరించి కనీసం క్రియాశీల సభ్యత్వం లేని 49 ఏళ్ల వ్యక్తి పార్టీకి చుట్టం లాగా వచ్చిన అతిధికి పార్టీ పట్టణ అధ్యక్షత బాధ్యతలు అప్పగించడం బాధ కలిగించిందన్నారు. ఈ నియామకాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు దేశంలో




నరేంద్ర మోడీ చరిష్మా ఎలా ఉందో రానున్న స్థానిక ఎన్నికల్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చరిష్మా ఆ విధంగా పనిచేస్తుందని పేర్కొంటూ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఈ నియామకంపై పునరాలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లేని పక్షంలో పార్టీకి కార్యకర్తలకు చాలా నష్టం జరిగే అవకాశం ఉందని, ఈ నియామకాన్ని వెంటనే రద్దుచేసి అర్హులైన వారికి పట్టణ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. సిరిసిల్ల ప్రజల్లో పార్టీ పైన ఎలాంటి నమ్మకం ఉండేదో ప్రస్తుతం ప్రజలు ఎలా చర్చించుకుంటున్నారు ఒకసారి ఓపెన్ సర్వే చేస్తే పార్టీ గ్రాఫ్ తెలుస్తుందన్నారు. లేని పక్షంలో మీడియా ద్వారా పార్టీ పెద్దలను ప్రతిరోజు ప్రశ్నిస్తానని ఈ నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.

## అసాంఘిక శక్తులకు అపరిచితులకు ఆశ్రయమివ్వొద్దు : ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు...

**- వలస ఆదివాసి గొత్తికోయ గ్రామం ఉమేష్చంద్రనగర్ గ్రామస్థులతో సి ఐ వెంకటేశ్వరరావు.**

పినపాక, మే 13,(తెలంగాణ పత్రిక)అసాంఘిక శక్తులకు, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ఏడూళ్ల బయ్యారం సీ ఐ వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం వలస ఆదివాసి గ్రామమైన ఉమేష్ చంద్ర నగర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీ ఐ వెంకటేశ్వరరావు అక్కడి ఆదివాసీ గిరిజనులతో మాట్లాడారు .అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని , కొత్త వ్యక్తులు గోదావరి దాటి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించవద్దని హెచ్చరించారు. సూచించారు. ఇక్కడ ప్రశాంత వాతావరణంలో ఆదివాసీలు అభివృద్ధి చెందాలని, విద్యా వైద్యం అందుబాటులో



ఉంటాయన్నారు. అనుమానితుల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టిజీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న నీ భక్తులకి దూరం చేస్తే ఊరుకునేది లేదు పోతు అనిల్....

**- వేములవాడ బంద్ కు స్వచ్ఛందంగా సహకరించాలి.**

వేములవాడ, మే,13, తెలంగాణ పత్రిక.వేములవాడ రాజన్న ఆలయ పరిరక్షణ సమితి సోషల్ మీడియా కన్వీనర్ పోతు అనిల్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ రేపటి బంద్ ను స్వచ్ఛందగా అన్ని వాణిజ్య వ్యాపార కుల సంఘాల వారు సహకరించగలరు అని పిలుపు. గుడిని బంద్ చేస్తాం అని వస్తున్న ప్రచారం పైనే ఈ బంద్ కి పిలుపు అని తెలిపారు.అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా గొంతులు చించుకోవడం మీ అవివేకానికి వదిలేస్తున్నకాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ప్రజలు నమ్మడం లేదు, గత 50సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ హయంలో 3ఎకరాల గుడిని ఒక్క గుంటకూడా పెంచలేదు.50సంవత్సరాల నుండి గుడి అభివృద్ధికి నోచుకోలేదని అని అన్నారు.గత 10సంవత్సరాలలో గత ప్రభుత్వం 30ఎకరాలు గుడికి తసుకున్నది నిజం కదా? బద్దిపోచమ్మ ఆలయం కు 32గుంటలతో అభివృద్ధి ని ప్రారంభించినది నిజాం కదా??కాంగ్రెస్ నాయకులకు ఇది



కనిపిస్తాలేదా? అని ప్రశ్నించారు.వేములవాడ చుట్టూ రింగ్ రోడ్లు కనిపిస్తలేవా. మీరు సోషల్ మీడియాలో కాదు.రౌండ్ టేబుల్ సమావేశం పెట్టండి.అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ము మాకు ఉంది! మీరు 50సంవత్సరాలలో మీరు వేములవాడకు ఏమి చేశారో చెప్పే దమ్ముదా??మీరు ముందుగా బద్దిపోచమ్మ ఆలయం అభివృద్ధి చేసి చూపించండి.ఆ తరువాత రాజన్న ఆలయాన్ని ముట్టుకోండి అని అన్నారు.మీ ఇంటికి తాళం వేసినట్టు ఆలయానికి తాళం వేస్తే పరిరక్షణ సమితి చూస్తూ ఊరుకోదు అని అన్నారు.

## రూ . 90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి

సంగారెడ్డి మే 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి నియోజకవర్గం లో రహదారుల అభివృద్ధి పనులకు, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ కుటుంబ టెక్నాలజీ శాఖమంత్రి దామోదర రాజనర్సింహ. రూ .90 కోట్లతో అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు .సంగారెడ్డి ఐబి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను, మరియు పోతిరెడ్డిపల్లి ఎన్హెచ్ 65 రోడ్డు నుంచి భూ లక్ష్మమ్మ, కలివేముల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. సంగారెడ్డిలో అభివృద్ధి జరగడం అంటే కాంగ్రెస్ పాలనలో జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. అప్పుడు మంత్రిగా ఉన్నప్పుడు చేసిన పనిలే ఉన్నాయి గత ప్రభుత్వము ఏ పనులు చేయలేదు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అభివృద్ధి పనులు ముందుకు జరుగుతున్నాయని ఆయన తెలపడం జరిగినది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము చేపట్టిన పనులు ఏ రోడ్డు కూడా సరిగా వేయలేదని



రోడ్లకు మరమ్మత్తులు 90 కోట్లతో నియోజకవర్గ మొత్తానికి అభివృద్ధికి శాంక్షన్ చేశామని ఆయన తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీజీ ఐ ఐ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మరియు కలెక్టర్ వల్లూరు క్రాంతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి జాతర...

సంగారెడ్డి మే 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... సంగారెడ్డి కంది మండలం బ్యాతోల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. పూజలతో పాటు నియోజకవర్గంలోని ప్రజల్లో అందర్నీ చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కినట్లు ఆయన తెలిపారు. ఆలయాలు అభివృద్ధికి తమ వంతు కృషి ఉంటుందని ప్రతి గ్రామంలో ఇలాంటి ఆలయాలు కట్టుకోవాలని జాతర అనేది సంవత్సరానికి ఒకటే పారి చేసుకుంటారు కాబట్టి అందరూ అష్ట ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, పార్టీ



మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హతలు ఉన్న వారికే పదవులు వస్తాయి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే, 13(తెలంగాణ పత్రిక):పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని, పైరవీలతో పదవులు రావని, అర్హతలు ఉన్న వారికే పదవులు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మండల అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే




గుర్తుచేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణే.. కాంగ్రెస్ సిద్ధాంతమని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పదవులు రాబోతున్నట్లు గుర్తుచేశారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో తగ్గేదేలే

**- వేములవాడ రాజన్న ఆలయం మూసివేత పై శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్లారిటీ.**

వేములవాడ, మే, 13, తెలంగాణ పత్రికవేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆది మాట్లాడుతూ.ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయాన్ని విస్తరిస్తున్నామని, వచ్చే భక్తులకు శ్రీఘ్ర దర్శనాన్ని కల్పించే విధంగా ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు.ఆలయాన్ని బంద్ చేసి



విస్తీర్ణ పనులు చేయబోమని, గర్భ గుడిలో నిత్యం పూజలు జరుగుతాయని అన్నారు, భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనాలు కల్పిస్తున్నామని తెలిపారు. దశాబ్ది కాలంగా వెనుకబడిన ఆలయ అభివృద్ధిని మేము చేస్తుంటే కొందరు వ్యక్తులు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఎవరెన్ని విమర్శించిన మేము వాటిని సానుకూల దృక్పథం తోనే చూస్తున్నామని అన్నారు. అందరి సలహాలతోనే మేము ముందుకు వెళ్తున్నామని ఇంకెవరైనా సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని పరిగణలోకి తీసుకొని అభివృద్ధిని కొనసాగిస్తామని అన్నారు.

## నేరేడిగొండ పోలీస్ స్టేషన్ నందు పిల్లల పార్కును ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 13 :-చిన్ననాటి నుండి వ్యాయామం అలవాటు ఉత్తమ లక్షణం స్టేషన్ ఆవరణలో పిల్లల పార్కును ఏర్పాటు చేయడం హర్షనీయంచిన్ననాటి నుండి వ్యాయామ లక్షణం అలవర్చుకోవడం ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థికి ఉత్తమ లక్షణమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు నేరేడిగొండ పోలీస్ స్టేషన్ నందు ప్రత్యేకంగా చిన్నపిల్లల పార్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మరియు ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ కలిసి ప్రారంభించారు. పిల్లలకు ఆటవిడుపుగా ఉండే విధంగా చిల్డ్రన్ పార్కును ప్రారంభించడం జరిగింది. మొదటగా చిన్నారుల కరతాల ధ్వనుల నడుమ జిల్లా ఎస్పీకి స్వాగతం పలకడం జరిగింది. పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో నివసించే పిల్లలు మరియు బయటి విద్యార్థినీ విద్యార్థులు ఈ చిల్డ్రన్ పార్కులో ప్రతిరోజు ఆటలను ఆడుతూ, వ్యాయామం చేస్తూ ఉంటూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఉండటం ఉత్తమ లక్షణంగా తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో చిన్న పిల్లల తో పార్కును ప్రారంభించి వారితో కొంత సమయాన్ని కేటాయించి గడపడం జరిగింది. పిల్లలతో సంభాషిస్తూ నిరంతరం విద్యపై ఆసక్తిని పెంపొందించుకుంటూ ఆటలను సైతం ఆడుకుంటూ జీవితాన్ని ఆనందోత్సాహాలను గడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడా సీఐ ఈ భీమేష్, ఎస్సై ఎల్



శ్రీకాంత్, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, వారి అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి



**- జిల్లా కలెక్టర్.**

సంగారెడ్డి మే 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల్లో పని చేసే ఉద్యోగులు సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం బయోమెట్రిక్ ద్వారానే హాజరు వేయాలని పేర్కొన్నారు. ఇష్టం వచ్చినట్లుగా వచ్చి సంతకాలు పెడితే సరిపోదు తప్పకుండా బయోమెట్రిక్ ద్వారానే హాజరు వేయాలని సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కచ్చితంగా ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ పద్ధతి పాటించాలని ఇక హాజరు రిజిస్టర్ కూడా పెట్టుకోవాలని సూచించారు.

## తెలుగుదేశం పార్టీ డిజిటల్ కార్డులు అందజేత



గంగాధర మే 13 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీలో 2024 - 2026 కు సభ్యత్వం తీసుకున్న నాయకులకు, కార్యకర్తలకు, మంగళవారం డిజిటల్ సభ్యత్వం కార్డులను టిడిపి మండల అధ్యక్షుడు మల్కాపురం రాజేశం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ఈ పార్టీ ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లబత్తిని పరుశరాములు బోలబత్తిని మధు, ముదిగంటి బాలు, ఎస్. బుచ్చయ్య, జె.కనకయ్య, మునీందర్, యం. మల్లేశం,నరేష్, కె. శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్టేషన్ లు మంజూరు చేయండి



**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వేములవాడ, మే,13, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో( పరిసరాల్లో),తిప్పాపుర్ లో నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ లను మంజూరు చేయవలసిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. సోమవారం హైదారాబాద్ లో వారిని కలసి వినతి పత్రం అందజేశారు. మాట్లాడుతూ నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ లు మంజూరు చేయడం వల్ల వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పాపూర్ పరిదిలో రైతులకు,పట్టణంలో ప్రజలకు,రోజు రోజుకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తుల రద్దీ ఎక్కువ అవుతున్న నేపథ్యంలో,వసతి గదులుకు,రాజన్న ఆలయంలో నిర్వహించే కల్యాణం,వివిధ వేడుకల్లో, విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం,లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ఇటివల వేములవాడ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో 10 సబ్ స్టేషన్ లను మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ప్రభుత్వ విప్ ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే పలు సబ్ స్టేషన్ ల టెండర్ ప్రకీయ పూర్తయిందని శంకుస్థాపనకు రఆహ్వానించార భట్టి విక్రమార్కను ఆహ్వానించగ వారు సానుకూలంగా స్పందించారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
**- కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని ఆదేశం**
**- ఉప్లూర్, తిమ్మాపూర్, ధోబీఘాట్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:- 13కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆర్మూర్ మండల కేంద్రంలోని ధోబీఘాట్, కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ధోబీఘాట్ వద్ద గల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని నిలదీశారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్ లో కేంద్రాలను కేటాయించకూడదని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. సూపర్ అమాన్ రకం ధాన్యం దిగుమతి చేసుకునేందుకు పలువురు మిల్లర్లు విముఖత ప్రదర్శిస్తున్నారని కేంద్రాల నిర్వాహకులు తెలుపగా, మిల్లర్లతో సమావేశమై ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తూ దాదాపుగా తుది దశకు చేర్చారని, ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని హితవు పలికారు. ఆలస్యంగా పంట దిగుబడులు చేతికి అందిన అన్ని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, పంట విక్రయం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

# సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఇవ్వాలి..

**- పోతినేని సుదర్శన్ డిమాండ్.**



సుజాతనగర్ మండలం మే 13( తెలంగాణ పత్రిక )మంగళవారం: సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం నాడు సింగభూపాలెం గ్రామ రైతులతో కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి గోదావరి జలాలు సాగు భూములకు అందించాలని కోరారు, భూములు కోల్పోయేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం,తలాపునే గోదావరి నది ప్రవహిస్తున్నా రైతులకు సాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, జిల్లా రైతుల కష్టాలు తీర్చే విధంగా జిల్లా మంత్రులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్నారని,44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని ఆయన విమర్శించారు,దేశ రక్షణ కోసం, కార్మిక హక్కులు కాపాడుకోవడం కోసం, ఉపాధి హామీ కూలీలకు రెండు వందల రోజుల పని,600రూపాయల వేతనం ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లాకు తరతరాలుగా అన్యాయం జరుగుతోందని ఇప్పుడు కూడా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాకుండా అడ్డుకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ హర్తాళ్, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, సిఐటీయూ జిల్లా నాయకులు డి.వీరన్న మాట్లాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు,జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతి,లిక్కి నాగరాజు,చిమట వెంకటేష్,ఉగ్గం కోటేశ్వరావు,నల్లగొర్ల రమేష్,బడుగుల శివ,చేతుల సుందర్,తీట్ల వరయ్య,తంబళ్ళ స్వామి దాస్,కాకటి రామకృష్ణ,కాకటి ఆంద్రయ్య,కుర్రం విశ్వనాథం,పగడాల లక్ష్మణ్,పరిటాల చిన్న రామయ్య,మార్తి గోపాలరావు,చప్పిడి నరసింహారావు,రాజబోయిన సర్వయ్య,ఉగ్గం శ్రీను,పగడాల బాబు,కొండ ముచ్చలరావు, నామ జకరయ్య,తదితరులు పాల్గొన్నారు

# విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలి

**- సమాజంలో పోలీసు వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలా విధులను నిర్వర్తించాలి.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 13 :-నేరేడిగొండ పోలీస్ స్టేషన్ .రికార్డులను, సిబ్బంది పనితీరు పరిశీలన. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. మంగళవారం ఉదయం నేరడిగొండ పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బంది చేస్తున్న విధులపై పోలీస్ స్టేషన్లో నమోదవుతున్న కేసుల వివరాలను, కేసుల పరిశోధనపై చేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీసు కు కేటాయించిన గ్రామాన్ని సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా, నిర్వహించకుండా చూడాలన్నారు. ఎలాంటి సమాచారన్నైనా నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు అందించాలని తెలిపారు. సమాజంలో పోలీసు వ్యవస్థకు ఉన్నత స్థానాన్ని కల్పించే విధంగా విధులను నిర్వర్తిస్తూ ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తిని పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉండే ప్రతి ఒక్క సిబ్బందికి సమానమైన విధులను కేటాయించేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదు వచ్చిన వెంటనే గ్రామానికి కేటాయించిన పోలీసు అధికారిని విచారణ నిమిత్తం కేటాయించి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. పిటిషన్ మేనేజ్మెంట్ పై సిబ్బంది ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్లూ కోర్ట్, డైల్ 100 విధులను ప్రతివారం పర్యవేక్షిస్తూ మండల పరిధిలో ఎలాంటి మైనర్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో ముఖ్యంగా గంజాయి లేకుండా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది సమాజ శ్రేయస్సుకై కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఫింగర్ ప్రింట్ పరికరాన్ని ఉపయోగించి అనుమానితుల్ని, నేరస్థులను వేలిముద్రలను సేకరించి పరిశీలించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి ఈ ఐ ఆర్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేస్తూ బాధితులకు భరోసాని అందించాలని తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది కష్టపడుతూ నిజాయితీతో విధులను నిర్వర్తించాలని సూచించారు. సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న తెలియజేయాలన్నారు. నూతన సిబ్బంది సీనియర్ల వద్ద పోలీస్ స్టేషన్లో ఉండే విధులను రికార్డుల నిర్వహణను నేర్చుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సిఐ



ఈ భీమేష్, నేరడిగొండ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

నిర్మల్ జిల్లా:- (ప్రతినిధి-సాయన్న )మే 13, 2025- ( తెలంగాణ పత్రిక )భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో తప్పులన్నీ సరిచేసి, భూమిపై యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ హక్కులు, సర్వే నంబర్ల లోపాలు, హద్దుల వివాదాలు, భూసేకరణ సమస్యలపై ప్రజల దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దరఖాస్తులకు రశీదులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్, త్రాగునీరు వంటి సదుపాయాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.గ్రామస్తులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి లేనందున ఇబ్బందులు ఎదురవుతోందని గ్రామస్తులు చెప్పగా, రేపటిలోగా కార్యదర్శిని నియమిస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుకు ఎక్కువ మంది ప్రజలు హాజర కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులను అభినందించారు.ఈ



సదస్సులో భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# తహశీల్దార్, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-13ఎడపల్లి తహశీల్దార్, ఎంపీడీవోలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. మంగళవారం ఎడపల్లిలోని తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో తహశీల్దార్ ధన్వాల్ నాయక్, ఎంపీడీవో శంకర్ నాయక్ ఇద్దరూ కార్యాలయంలో లేరు. దీంతో సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. ప్రజలకు సేవచేయని అధికారులపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో 24 మందికి జైలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-13డ్రంకన్ డ్రైవ్ కేసులో 24 మందికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చిందని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సీపీ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 46 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లుగా గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని మార్నింగ్ కోర్టులో హాజరుపర్చారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ 24 మందికి జైలు శిక్ష విధించారు. 22 మందికి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని ఏసీపీ తెలిపారు.

# కొత్తపల్లిలో నూతన పూరి వేణుగోపాల స్వామి రథోత్సవం

**- హాజరైన శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జీ డాక్టర్ గణేష్ గౌట**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ నూతనపురి వేణుగోపాలస్వామి రథోత్సవంలో కొత్తపెల్లి నివాసి స్థానికులు శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గౌటే గణేష్ స్వామి వారి సేవలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్వామివారిని దర్శించుకున్న వారు పునర్జన్మ సుకృతం గా భావిస్తారు ఈ ఆలయం యొక్క విశిష్టత 500 ఏళ్ళ క్రితం ఇక్కడ శ్రీ వేణుగోపాల స్వామి కొలువుయున్నాడు ఈ రోజు కొన్ని వేల మందీ భక్తులు ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని స్వామివారి యొక్క అనుగ్రహం పొందడం జరిగింది ఈ రథోత్సవం ఆటపాటలతో కోలాటాల మధ్య జానపద గీతాలతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండగల జరిగింది ఈ రథోత్సవంలో పాల్గొన్న మా స్థానికులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆ దేవుడు అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ వారి కోరిన కోరికలు నెరవేర్చాలని భగవంతుని ఆ వేణుగోపాలస్వామిని వేడుకుంటున్నాను

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం






చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక , మే 13.చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయంతో ఎన్ఆరిజిఎస్ నిధుల కింద రూపాయలు 5 లక్షలు మంజూరు చేయగా సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్టు తెలిపారు. గ్రామానికి నిధులు కేటాయించడం పట్ల బీజేపీ నాయకులు, గ్రామస్థులు కేంద్రమంత్రికి, వేములవాడ ఇంచార్జ్ చిన్నమనేని వికాస్ రావ్ కి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఐతం సాగర్, ఐతం వంశీ,అంజయ్య, శంకరయ్య శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మించాలని ఎమెల్యే పద్మావతికి వినతిపత్రం



మునగాల - ప్రతినిధి, మే 13, (తెలంగాణ పత్రిక)మండల పరిధిలో గల పలు రోడ్లు డబల్ రోడ్లుగా మంజూరు చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి కి మంగళవారం హైద్రాబాద్ తన నివాసంలో మునగాల మండల నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల పరిధిలో గల తాడువాయి నుంచి నేలమర్రి వెళ్ళే రోడ్డు, నారాయణగూడెం నుంచి కలకోవ రోడ్డు లను డబల్ రోడ్డు గా నిర్మించాలని ఎమెల్యే కు వినతిపత్రం అందించమని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రోడ్డు భవనాలు శాఖ వారితో మాట్లాడి టెండర్లు పిలుస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, కరెంట్ సౌకర్యం ఏర్పాటు పై పలు విషయాలు గురించి మాట్లాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో నలబోలు సతీష్ రెడ్డి, పనస శంకర్, పాతకోట్ల బాలయ్య, కోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





సదాశివపేట,మే 13,(తెలంగాణ పత్రిక) ఈరోజు సదాశివపేట మండలంలో ఆత్మకూరు గ్రామం నుండి సింగూరు ప్రాజెక్ట్ వరకు ఎం.ఆర్ ఆర్ నిధులతో 525.70 లక్షలు తో 7.51 కిలోమీటర్స్ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య మంత్రులు దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పిల్లోడు విశ్వనాథం, చిరంజీవి, బిట్ల ప్రేమ్ కుమార్, చారి, నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ...



మఠంపల్లి, మే13(తెలంగాణ పత్రిక) మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు కార్మిక లోకం సన్నద్ధం కావాలనిసూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో పోస్టర్ బుధవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, గిరిజన జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ గ్రామపంచాయతీ మాజీ అధ్యక్షులు ఇంటి రవి, మండల మాజీ కార్యదర్శి మైసయ్య, రవి, పిచ్చయ్య మహమ్మద్, రహీం శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



నార్సింగి మే 13 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం జాప్తి శివునూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని జాప్తి శివునూర్,కాసులాపుర్, శంకాపూర్ గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సీ.హెచ్ స్వామి తెలిపారు. బుధవారం ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు 33/11కేవీ జప్తి శివనూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేయనున్నామని,అందువల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని,కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది : ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల - ప్రతినిధి, మే 13, (తెలంగాణ పత్రిక )వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయ పొలాల దగ్గర ఉన్న వ్యవసాయ మోటార్లను ఇతర పరికరాలను తీసుకుని ఇంటిలో భద్రపరుచుకోవాలని మండల రైతులకు సూచించారు. ఊర్ల ప్రయాణ చేసే వారు ఇండ్లలో ఉన్న విలువైన వస్తువులను జాగ్రత్త పరచుకోవాలని సూచించారు. రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. రైతులు మేతకు పశువులను వదిలిపెట్టడం వల్ల దొంగలు అదునుగా భావించి దొంగలించబడే అవకాశం ఉందని, రైతులు పశువులను మేతకు వదల వద్దని రైతులకు సూచించారు.

# ఇంచార్జి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరణ




గుండాల, తెలంగాణ పత్రిక : గుండాల మండలం ఇంచార్జ్ తహశీల్దార్ గా ఎ. శేషగిరిరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్ సెలవు పై వె ల్లగా అడ్డగూడూరు మండల తహశీ ల్దారుగా విధులు నిర్వహిస్తున్న శేషగిరిరావు ను జిల్లా కలెక్టర్ మంత్రి ప్రగడ హనుమంతరావు మండల ఇంచార్జ్ తహసిల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి..

**- చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,13(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి వెనకాల ఉన్న చిన్న పిల్లల విభాగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సాగిన వీణవంక పున్నం జాతర..

**- మహా అన్నదానానికి పోటెత్తిన భక్తులు..**



వీణవంక ప్రతినిధి, మే 13( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలోని అతి పురాతనమైన, ప్రాచీన సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారంతెల్లవారుజామున రథోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం రథంపై శ్రీ అలివేణి మంగ పద్మావతి సహిత, వెంకటేశ్వర స్వామి ఆశీనులై, భగవత్ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు క్యూలైన్ పాటిస్తూ, ఉద్యత్ పూర్వం మొదలుకొని, సాయంత్రం నాలుగు గంటల వరకు టెంకాయలు కొడుతూ, కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణం చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేస్తూ, అర్చనది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భజన కార్యక్రమాన్ని కళాకారులు భక్తి గీతాలను ఆలపిస్తూ, భక్తులను అలరించారు. ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, ఉమామహేశ్వర స్వామి దేవాలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. కార్యక్రమంలో భాగంగా దేవాలయ ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ బ్రహ్మోత్సవాలలో వేద పండితులు శ్రీ గూడ జగదీశ్వర శర్మ దంపతులు పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రధాన అర్చకులు దెబ్బట సతీష్ కుమార ఆచార్యులు, శ్యాంసుందర్ శర్మ,గోవింద స్వాములు, హనుమాన్ స్వాములు, మహిళా భక్తులు, వీణవంక గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి




**- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 13కార్మికుల శ్రమను దోచుకోవడానికే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకోవచ్చిందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజ్ ఆరోపించారు.మంగళవారం రోజున ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో పిల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వ%శీ% చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ అధీనంలోనే ఉండాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించాలి ఉద్యోగ భద్రత కల్పించాలీనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోని నెలకు 10000 రూపాయలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మిక-ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలనీమే-20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్,ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్,ఇంజ హేమలత, సోమన సబిత, కోశాధికారి బీరకాయల మల్లేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చిలువేరు అంజయ్య, సామల భాస్కర్, ముంతాజ్ బేగం, బాగుల వసంత, పబ్బాల రాజు, ముదిగొండ బసవయ్య, చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ,ఎర్ర సీమాన్,చేరాల లింగయ్య,పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, అనసూర్య, లక్ష్మి,సంధ్య,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఆఫ్రికాలో సామ్రాజ్యవాదం

గతంలో ఫ్రాన్స్ దేశానికి వలసలుగా ఉండిన ఆఫ్రికా దేశాలు ఇప్పటికి కూడా పూర్తిగా వలస పెత్తనం నుండి బైట పడలేదు. తనకు వలసలుగా ఉండిన దేశాలకు స్వాతంత్ర్యం ప్రకటించినప్పటికీ, ఆ యా దేశాలలో ఉన్న తన ఆస్తుల రక్షణ నిమిత్తం అక్కడ ఫ్రెంచి సైన్యాలను మోహరించాలని ఫ్రాన్స్ పట్టుబట్టింది. అందుకు ఆ దేశాల ప్రభుత్వాలు అంగీకరించాయి కూడా. దాంతో ఆ దేశాలలోని అంతర్గత రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి ఫ్రాన్స్‌కు అమితమైన అవకాశం దొరికింది. దాంతోబాటు, ఈ దేశాలన్నీ సి.ఎఫ్.ఎ ఫ్రాంక్ (సెంట్రల్ ఆఫ్రికన్ ఫ్రాంక్)ను ఉమ్మడి కరెన్సీగా అంగీకరించాయి. ఈ సి.ఎఫ్.ఎ ఫ్రాంక్ ఫ్రెంచి కరెన్సీ అయిన ఫ్రాంక్ తో స్థిరమైన మారకపు రేటును కలిగివుంటుంది. ఈ స్థిరమైన మారకపు రేటును కొనసాగించాలంటే ఆ దేశాల ద్రవ్య విధానాన్ని ఫ్రెంచి సెంట్రల్ బ్యాంక్ కంట్రోల్‌లో ఉంచడానికి అంగీకరించాలి. ద్రవ్య విధానాన్ని ఆర్థిక విధానం నుండి వేరు చేయడం సాధ్యం కాదు. అంటే ఆచరణలో ఆ దేశాల ఆర్థిక విధానాలను చాలా మేరకు ఫ్రాన్స్ నిర్దేశిస్తూ వుంటుంది. ఫ్రాన్స్ యూరోపియన్ యూనియన్ ఆర్థిక వ్యవస్థతో కలిసిపోయినప్పుడు కూడా ఈ ఆఫ్రికన్ దేశాలపై ఫ్రాన్స్ నియంత్రణ కొనసాగుతూనే వుంది. అందుచేత ఈ పూర్వపు ఫ్రెంచి వలసలైన ఆఫ్రికన్ దేశాల స్వతంత్రం చాలా పరిమితులకు లోబడి నడుస్తోంది. ఒకవేళ ఏ దేశంలోనైనా విప్లవకారులు అధికారంలోకి వచ్చి ఈ ఫ్రెంచి చట్రాన్నుంచి విడగొట్టుకోడానికి ప్రయత్నిస్తే. ఆ దేశం మీద ఫ్రాన్స్ పలు రూపాలలో నయా ఉదారవాద ఆంక్షలను విధించి ముందడుగు పడకుండా నిరోధిస్తుంది. ఇందుకు అమెరికా మద్దతు ఎప్పుడూ ఉండనే వుంది.బుర్కినా ఫాసో లో థామస్ సంకారా అనే విప్లవకారుడు అధికారంలోకి వచ్చినప్పుడు అతడు తన దేశం నుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని ఆదేశించాడు. అప్పుడు అతడిని స్వంత పార్టీకి చెందిన వ్యక్తులే కుట్రపూరితంగా హత్య చేశారు. ఈ కుట్ర వెనుక ఫ్రెంచి సైనిక దళాల పాత్ర, ఫ్రెంచి ప్రభుత్వ మద్దతు ఉన్నాయని వేరే చెప్పనక్కరలేదు. అయితే నయా వలస ఆధిపత్యాన్ని ఎదిరిస్తూ ఈ దేశాలలో పోరాటాలు కొనసాగుతూనే వచ్చాయి. అటువంటి ప్రతిఘటన తరచూ సైనిక దళాలలోకి రిక్రూట్ చేయబడ్డ స్థానిక సాయుధ దళాల నుండి వచ్చింది. పి.ఎం.ఎస్.ఆర్ (పేట్రియాటిక్ మూవ్‌మెంట్ ఫర్ సేఫ్‌గార్డ్ అండ్ రెస్టొరేషన్) అనే సంస్థ 2022లో బుర్కినా ఫాసో లో ఏర్పడింది. దీనికి కెప్టెన్ ఇబ్రహిం ట్రావ్‌రె నాయకుడు. ఇతడు 2022 సెప్టెంబర్ 30న దేశంలో అధికారానికి వచ్చాడు. ఆ వెంటనే ఫ్రెంచి సైన్యాలను దేశం నుండి ఖాళీ చేయమని ఆదేశించాడు. ఖాళీ చేయించడంలో కృతకృత్యుడయాడు కూడా. తన దేశం చిక్కుకు పోయిన సి.ఎఫ్.ఎ ఫ్రాంక్ ఏర్పాటు వల నుంచి బైటకు తెచ్చి ఆ ఏర్పాటుకు ముగింపు పలికాడు. తమ పొరుగు దేశాలైన మాలి, నైగర్ లలో ఉన్న ప్రభుత్వాలు కూడా

# తొలకరి నాటికి లబ్ధిదారులకు పాడి పశువులు అందించి కలెక్టర్ ఇజ్మల్ ఖాన్

తెలంగాణ పత్రిక : మే -13 ఖమ్మం బ్యూరోఇందిరా మహిళా డెయిరీ క్రింద జూలై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు. పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను ఆదుకోవాలి గుర్తించి వారి భూములలో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.పాడి పశువు, రవాణా, భీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని, వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందని



అన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల కేర్ పై ఏపిఎం, డిపిఎం, సంబంధిత ఎంపీడీఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- గోపులాపూర్ లో ఆర్డీఓ మధుసూదన్ వెల్లడి**

మే 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, బుగ్గారం తహసీల్దార్ మాజీద్, ధర్మపురి తహసీల్దార్ కృష్ణ చైతన్య లు సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, గోపులాపూర్ గ్రామల్లో తహసీల్దార్లు కృష్ణ చైతన్య, మాజీద్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ గోపులాపూర్ సధస్సులో పాల్గొన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద బుగ్గారం మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ మధుసూదన్ కోరారు.రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును తహసీల్దర్లు మాజీద్ తో కలిసి గోపులాపూర్ లో ఆర్డీఓ పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను నేడు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని



మధుసూదన్ సూచించారు.ఈ సదస్సులో ధర్మపురి,బుగ్గారం తహసీల్దార్లు మాజీద్,కృష్ణ చైతన్య,రెవిన్యూ అధికారులు డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, బుగ్గారం ఆర్ఐ బాపురెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 20 న సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 13:దేశంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ, రైతు కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా ఈ నేల 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దత్తుగా గ్రామాల్లో వ్యవసాయ కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ చాయ్ వాలా పేరుతో దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, హక్కులను హరిస్తున్నారని,44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తెచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను అదాని, అంబాని లకు కట్టబేడుతున్నారని ఆరోపించారుగ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెద బడుగు బలహీన వర్గాలకు చేతి నిండా పని కల్పించాలనే లక్ష్యంతో యుపిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలు చేసి కోట్లాది మంది కూలీలకు పని కల్పిస్తుంటే నరేంద్రమోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని, అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నారని,పని రోజులు తగ్గిస్తున్నారని, పని ప్రదేశాల్లో పనికి ముందు పనికి తర్వాత కూలీలను ఫోటో అప్లోడ్ చేసే విదానాన్ని తెచ్చారని అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, రోజు వారి కూలీ 600 చెల్లించాలని, వేసవి భృతి యధావిధిగా కొనసాగించాలని,పని ప్రదేశాల్లో కొలుతలు లేకుండా పని కల్పించి బిల్లులు చెల్లించాలని,ఆధార్, జాబ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేయడం ఆపాలని , ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ అవకాశం కల్పించాలని, ఉపాధి హామీ పథకం రద్దు చేసే కుట్రలను మానుకోవాలని కోరుతూ 20 వ తేదీన కూలీలు ఉపాధి హామీ




పనులను బంద్ చేసి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బి కె యం యు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, ఏ ఐ ఏ డబ్లు యు జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించిన బీజేపీ పార్టీ నేతలు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 13,(తెలంగాణ పత్రిక)చందానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ,మహిళల అభ్యర్ధన మేరకు పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులను కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్, టీఏసీ సభ్యులు బుచ్చిరెడ్డి,ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ చందానగర్ లో ఉంటున్నటువంటి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక స్థానిక ప్రజలు ,సీనియర్ సిటిజన్స్ అనేక విధాలుగా ఇబ్బందులు పడడమే కాకుండా పార్కింగ్ సమస్య అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని రవి కుమార్ యాదవ్, తెలిపారు ఈ విషయంపై స్థానిక పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లి ఆయన ద్వారా సంబంధిత అధికారులకు కార్యాలయ మార్పుకు సంబంధించిన



విషయం పై చర్చించి, పై అధికారులకు లెటర్ ద్వారా ఆదేశాలు జారీ చేపించామని తెలుపుతూ ఈ కార్యాలన్నీ వెంటనే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతానికి లేదా ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ పై అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరుతూ అవసరమైతే ఎంపీ తో ఉన్నతాధికారులతో మాట్లాడి మా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు



కలగకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలని పోస్ట్ మాస్టర్ వెంకటేష్ గౌడ్, ని కోరుతూ వినతి పత్రం అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ ,వెంకటేష్,కృష్ణమూర్తి, శేఖర్ ముదిరాజ్ ,శంకర్ రెడ్డి, పృధ్వి గౌడ్, కృష్ణ కాంత్, మూర్తి ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

# ఆత్మ విశ్వాసంతో సాగితే అంతా మంచే..!

ఆత్మవిశ్వాసం.. సాధించగలమన్న నమ్మకాన్ని ఇస్తుది. ముందుకు నడిచేలా దన్నుగా నిలుస్తుంది. వ్యక్తిగత విషయాల్లోనూ, వృత్తిలోనూ ఆత్మవిశ్వాసంతో తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయి. ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడే ఇతరులతో సత్సంబంధాలు కొనసాగించగలరు. కొత్త విషయాలను నేర్చుకోవటానికి, సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండగలరు. కానీ, కొంతమంది ఎలాంటి ప్రయత్నమూ చేయకుండానే ముందుగానే బెంబేలెత్తిపోతుంటారు. మరిఅలాంటివారు ఆత్మవి శ్వాసం పెంచుకోవటానికి కొన్ని మార్గాలు, పద్ధతులు ఉన్నాయి.

ప్రపంచంలో ఎవ్వరికైనా రోజులో ఉండేది 24 గంటల సమయమే! కొందరు ఆ సమయాన్నే ప్రణాళికా బద్ధంగా ఉపయోగించుకొని, అనుకున్నవి సాధిస్తారు. మరికొందరు అలసత్వం,అశ్రద్ధ వల్ల కెరీర్ గానీ,ఇతరత్రా వృత్తులు, ఉద్యోగాల్లో వెనుకబడి ఉంటారు. ఇతరత్రా కారణాలేమైనా ఆత్మవిశ్వాసం లేకపోవటం కూడా ఎంచుకున్న రంగంలో వెనుకబడిపోవటానికి ఒక కారణం. ఇదిగో.. ఇలా సాగితే మంచి ఫలితాలు సాధించవొచ్చు.

**ఫెయిల్యూర్‌ను ఆహ్వానించండి:** ఆటల్లోనూ, జీవితంలోనూ గెలుపు, ఓటములు సహజం. గెలుపు వచ్చినప్పుడు ఆడంబరాలకు పోయి, ఓటమి వచ్చినప్పుడు కృంగిపోతే జీవితంలో నైరాశ్యం ఏర్పడుతుంది.అందుకే గెలుపుఓటములను సమానంగా తీసుకోవాలి. ఓట మికి కారణాలను విశ్లేషించుకోవాలి.వాటిని పునరావృతం కాకుండా ముందుకు సాగితే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చు.

**నైపుణ్యం పెంచుకోవాలి :**
ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలను పెంచు కోవటానికి ప్రయత్నించాలి.



ఉన్న సామర్థ్యాలకు పదును పెట్టుకో వటం, టెక్నాలజీ పరంగా వస్తున్న సరికొత్త అంశాలను నేర్చుకోవటం ద్వారా సామర్థ్యాలను పెంచుకోవాలి. గతంలో ఉన్న స్కిల్స్‌ను అప్‌డేట్ చేసుకోవటం ద్వారా కొత్త నైపుణ్యాలు అలవడతాయి.

**ఆత్మవిశ్వాసంతో ఉండాలి:** చిన్న చిన్న విషయాలకు కూడా భయపడితేజీవితంలో ఎదగటం కష్టం. ఏదైనా పని లేదా ప్రాజెక్టుకి మిమ్మల్ని నాయకత్వం వహించమని అడిగినప్పుడు ధైర్యంగా ముందు కెళ్లాలి. ఆచితూచి మసలటం అవసరమే!కానీ, భయపడి బాధ్యతలు స్వీకరించకపోవటం ఎదగటానికి అడ్డంకి అవుతుంది. భయం కొంతమేరకుఉండటం అనేది సామర్థ్యాన్ని పెంచుకోవటానికి కొంతవరకూ దోహదపడుతుంది. వరుసఫెయిల్యూర్స్ ఉన్నా మనపై మనకు విశ్వాసం ఉండదు. ఒక్కసారి మనలో విశ్వాసం పెరిగితే చేయలేమన్న భావన తుడిచిపెట్టుకుపోతుంది.

**ఆశావక దృక్పథం అవసరం:** మనపై మనకు ముందుగా నమ్మకం ఉడాలి. ప్రతి దానికీ ఇది చేయగలనా? లేదా? అనే అనుమానం, భయం,ఆందోళన వంటివి మనల్ని వెనక్కినెట్టేస్తాయి. నేను చేయగలను. చేస్తాను అనే ఆశావహ దృక్పథంతో ఉంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. భయాల స్థానంలో చేయాలన్న ఆశ, ఆనం దం, సానుకూలతలను నింపితే మీలో కాన్ఫిడెన్స్ పెరుగుతుంది.

**మార్చుకుంటేనే విజయం:** ముందుగా అపనమ్మకం వీడాలి. అందరం ఏదో ఒక సందర్భంలో తప్పులు చేస్తుంటాం. అలా చేయటం వల్లే చాలా విషయాలను నేర్చుకోగలుగుతాం. కొన్ని మార్చుకోలేని వాటిని అంగీకరించి వాటిని ఎలా పాజిటివ్‌గా మార్చుకుంటే సక్సెస్‌ను అందుకోగలం. తెలిసిన లోపాలను సమీక్షించుకుని ముందుకు సాగితే విజయాన్ని సాధించగలం.

**పోలిక వద్దు:** ప్రతిఒక్కరిలో ఏదోఒక ప్రతిభ దాగేఉంటుంది. ఎవరి ప్రత్యేకత వారిది. ఉన్న ప్రతిభకు మరింత పదును పెట్టడం ద్వారా మనపనిచేసే రంగంలో నిపుణత సాధించొచ్చు. మనల్ని మనంపూర్తిగా,మరింతలోతుగాఅర్థచేసుకోవాలి.అప్పుడే మనబలాలు,బలహీనతలు,కలలు,అవసరాలు, కోరికలు,లక్ష్యాలన్నీతెలుస్తాయి. ఇతరుల్లోమంచిని మాత్రమే తీసుకుని చెడును వదిలేయాలి. ప్రతి విషయానికి ఇతరులతో పోల్చుకోవటం మంచిది కాదు.

**సామాజిక స్పృహ ఉండాలి:** ఎవ్వరికి వారే తమ వ్యక్తిగత జీవితం, అభివృద్ధి గురించి ఆలోచించటం మాని కొంతమేరకైనా సామాజిక అంశాలపై దృష్టి సారించాలి. తద్వారా పౌరుడిగా తన బాధ్యతను నెరవేర్చిన వారంఅవుతాం. మన వృత్తి, ఉద్యోగం,వ్యాపారం ఇలా రంగంలో ఉంటే ఆ రంగంలో తన బాధ్యతను నెరవేరుస్తూ సమాజం పట్ల బాధ్యత ఉండటం ఎంతైనా మంచిది.

**విజయాలను రాయండి :** ఊరకే కబుర్లతో కాలక్షేపం చేయకుండా, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా ప్రతిఒక్కరూ తమ పట్లకొంతఅవగాహన పెంపొందించుకోవాలి.ఉదయం నిద్ర లేచిన దగ్గరనుంచి ఆనందంగా ఉండాలి.ఇప్పటివరకూసాధించిన విజయాలను ఒక చోట రాసుకోవటం మేలు.దీనివల్ల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెరుగుతుందని కొన్ని సైన్స్ పరిశోధనల్లో వెల్లడైంది. మీరు బాధలో ఉన్నప్పుడు ఇలా సాధించినవి చదువుతూ ఉండండి.

**లక్ష్యాల సాధనపై గురి:** ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న లక్ష్యాల సాధనకుప్రణాళికా బద్ధమైన కృషి చేయాలి.నిరంతర శ్రమ, లక్ష్యసాధనకు అవసరమైన ప్రయత్నాలు లక్ష్యం చేరే వరకూ కొనసాగించాలి.ప్రయత్నం లేకుండా విజయం రాదు.లక్ష్యం పెద్దదని భావించకుండా నిరంతర ప్రయత్నంతో సాధించొచ్చు.

**మంచి అలవాట్లూ ముఖ్యమే :**
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేఅనారోగ్యం పాలవ్వకుండా ఉంటాం. మంచి నిద్ర కూడాశరీరాన్ని అలసట నుంచి కాపాడుతుంది.రోజంతాహడ్రీ బడ్రీగాగడపటం కంటే కాస్త ప్రశాంతంగా కొద్ది సమయమైనా గడిపేలా చూసుకోవాలి. అస్తమానంసోషల్ మీడియాలో ఉండకుండా కంటికి ప్రశాంతత ఇవ్వాలి. నిద్రకు ఉపక్రమించే ముందు ఎలాంటి ఒత్తిడి, టెన్షన్లు లేకుండా చూసుకోవాలి.



## రోజూ తేనెను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

అన్ని కాలాల్లాగే వేసవి కాలంలోనూ మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. ఒక వేళ తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపులో మంట వస్తుంటా యి. ఇవే కాకుండా పలు ఇతర అనారోగ్య సమస్యలు కూడా మనకు వేసవిలోవస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌కు తగినట్లుగా మనం ఆహారాలను తింటూ ఉండాలి. మనం తినే ఆహారాలు మన ఆరోగ్యాన్ని పరిరక్షించేవి కూడా అయి ఉండాలి. దీంతో ఓవైపు అనారోగ్య సమస్యలను తప్పించుకుంటూనే మరోవైపు పోషకాలను కూడా పొందవచ్చు. ఇక వేసవిలో తీసుకోవాల్సిన ఆ హారాల్లో తేనె కూడా ఒకటి. వేసవిలో మన శరీరం సహజంగానే వేడికి గురవుతుంది. దీని బారి నుంచి తప్పించేందుకే కాక ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వేసవి కాలంలో రోజూ తేనెను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. తేనె మన శరీరాన్ని చల్లబరుస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే శరీరంలోని వేడి బయటకు పోయి శరీరం చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఉదయం ఈ నీళ్లను సేవిస్తే రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట రాదు. నీరసం కూడా ఉండదు. ఇక ఈ సీజన్‌లో మన శరీరం పొడిబారిపోతుంది. కొందరికి చర్మం ఈ సీజన్‌లోనే పగులుతుంది. అలాంటి వారు తేనెను తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. తేనె చర్మానికి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ తేమగా ఉంటుంది. పొడిబారదు, పగలదు. తేనెతో ఫేస్ ప్యాక్‌లు కూడా వేసుకోవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. నిద్రలేమి..: రాత్రి పూట మీకు నిద్ర సరిగ్గా పట్టడం లేదా.. అయితే తేనెను తీసుకుంటూ ఉంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. తేనెలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల తేనెను తీసుకుంటే ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఇది నిద్రను ప్రోత్సహించే హార్మోన్. కనుక రాత్రి పూట తేనెను తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారు కుంటారు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనల్ని బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గేలా చేస్తుంది. అధిక బరువుకు..: తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వాపులు,నొప్పుల నుంచి రక్షిస్తాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. దీంతో సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారినుంచి రక్షణ లభిస్తుంది. తేనె వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా మారుతుంది. కోల్పోయిన ద్రవాను తిరిగి పొందుతుంది. వేసవిలో ఇది ఎంతో మేలు చేస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ తగలదు. అలాగే అధిక బరువును తగ్గించడంలోనూ తేనె అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీటిని ఒక గ్లాస్ తీసుకుని అందులో రాస్త తేనె వేసి కలిపి తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది.

# ఈ టీనేజర్ స్టైలే వేరు!

టీనేజీ ఓ రంగుల ప్రపంచం. అందులోని ఆకర్షణలు వేరు. దుస్తులు, ఫ్యాషన్లు, అవుటింగ్‌లు, చాటింగ్‌లు, సిరీస్‌లు, రీల్సు.. ఇవన్నీ వాళ్లవైన ఆస్తులు, ఆసక్తులు. కానీ అదే టీనేజీలో ఉన్న 'సంస్కృతి కొండూరు' తన ప్రపంచంలో ఉంటూనే, తన చుట్టూ ఉన్న ప్రపంచం బాగు గురించి ఆలోచిస్తున్నది. అలాంటి దృక్పథమే ఆమెను టీసీఎస్ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలిపింది. అంతేకాదు, టీనేజీ పిల్లలు డ్రగ్స్‌కు బానిసవ్వకుండా, డిజిటల్ ప్రపంచంలో భద్రంగా ఉండేలా సర్టిఫికెట్ కోర్సులనూ రూపొందిం చింది. కౌమారుల్లో ఆర్థిక అక్షరాస్యతనూ పాదుకొల్పేలా మరో కోర్సునూ రూపొందించ నున్నట్టు చెబుతున్న పద్నాలుగేండ్ల సంస్కృతి తన గురించి పంచుకున్న ఆసక్తికరమైన ముచ్చట్లు..



నేను విను విలువల్ని ఎక్కువ ప్రేమిస్తాను. అంటే ఒక చెట్టుకు వేర్లు ఎలాగో, మనిషికి విలువలు అలా. మనం వాటి ఆధారంగానే నిలబడగలుగుతాం. అవెంత బలంగా ఉంటాయో మనం అంత గట్టిగా నిలబడగలం అని నమ్ముతాను. నేను మొన్న విజేతగా నిలిచిన టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) అయాన్ ఇంటెలిజెమ్ పోటీల్లో వీటికి సంబంధించే ఎన్నో ప్రశ్నలు ఎదురయ్యాయి. ఇందులో సార్వజనీన విలువలు (యూనివర్సల్ వ్యాల్యూస్) అనే ప్రత్యేక అంశం ఉంది. అలాగే విశ్వ పౌరసత్వం (గ్లోబల్ సిటిజన్‌షిప్), కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత–ఆవిష్కరణలు లాంటి అయిదు అంశాలు ఉంటాయి. నిజానికి అన్నీ గొప్పవే. అయితే ఆరో తరగతిలో మొదటిసారి ఈ పోటీల్లో పాల్గొన్నప్పుడు ఈ సార్వజనీన విలువలు అనే అంశం నన్నెంతగానో ఆకట్టుకుంది. ఎవరి విలువలు వారికి ఉంటాయి. ఏ దేశమైనా ప్రాంతమైనా కానీ అందరికీ కలిపి ఉండేవే సార్వజనీన విలువలు. తొలిసారి ఇందులోనే నాకు విజేతగా బహుమతి వచ్చింది. ఇక, మనం ఎంత బాగా మన భావాలు వ్యక్తీకరిం చగలిగితే అంత బాగా ఎదుటి వాళ్లకు మనం అర్థం అవ్వగలం, అలాగే ఎదుటి వాళ్లను అర్థం చేసుకోగలం. అదే కమ్యూనికేషన్ స్కిల్. ఈసారి నేను అందులోనే గెలిచాను. దేశంలోని పెద్ద స్కూళ్ల నుంచి రెండువేల మందిదాకా ఈ పోటీలకు వచ్చారు. ఇందులో నా బలం ఏంటి అంటే, సహానుభూతి(ఎంపథీ) అని చెబుతాను. అదే అన్ని విలువలకు అమ్మలాంటిది అనిపిస్తుంది నాకు.

ఏదైనా పోటీలో విజేతగా నిలవడం అన్నది ఎవరికైనా ఆనందాన్ని కలిగించే విషయమే. ఇంతకుముందు కూడా రకరకాల పోటీల్లో బహుమతులు వచ్చాయి. కానీ, నాకు బాగా ఇష్టంగా అనిపించింది మాత్రం ఈ టీసీఎస్ అయాన్ ఇంటెలిజెమ్‌యే. ఎందుకంటే అది నా ఆలోచనా విధానాన్ని విస్తృతం చేసింది. నా మనసుకు సరిపడే విషయాల్ని నలుగురితో పంచుకుని వాటి గురించి మరింత లోతైన అభిప్రాయాలు ఏర్పడేలా చేసింది. నిజానికి ఇవన్నీ నాకు అమ్మానాన్న ల దగ్గరినుంచే వచ్చాయి. 'ఇప్పుడు నీకు ఏముంది అని కాదు, వ్యక్తిగా నువ్వు ఎవరు అన్నదే ముఖ్యం' అని చెబుతారు వాళ్లెప్పుడూ. మా అమ్మ పేరు సుమతి. తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీగా పనిచేస్తున్న ఐపీఎస్ అధికారిణి, మీలో చాలామందికి తెలిసే ఉంటుంది కదూ! నాన్న పేరు శ్రీనాథ్. ఆయన బిజినెస్‌మెన్. ప్రస్తుతం నేను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాను. టీనేజర్ల కోసం టీనేజరే: మా టీనేజర్లకు ఎలాన్ మస్క్ కన్నా ఎక్కువ యాటిట్యూడ్ ఉంటుంది. అందుట్లోనూ ఇప్పుడు ప్రపంచమంతా అరచేయంత తెరమీద అందుబాటులోకి రావడంతో అన్నీ మాకు తెలుసు అన్న భావనలోనే ఉంటున్నారు. దానికి తోడు చుట్టూ ఉండే స్నేహితులు, అందుబాటులో ఆకర్షించే మద్యపానం, సిగరెట్లు, డ్రగ్స్ ఇలా అన్నీ వీళ్ల మీద విపరీతంగా ప్రభావం చూపుతుంటాయి. ఎక్కడిదాకో ఎందుకు, ఉదాహరణకు సినిమాలు చూడండి. ఓ పక్క అందులోని వ్యక్తి మందు తాగుతూ జోకులేస్తూ ఉంటాడు. దాన్ని చూసి అందరూ నవ్వుతుంటారు. మరోచోట కొందరు ఫ్రెండ్స్ కలిసి పంచ్‌లు వేసుకుంటూ ఉంటారు. అందులో కొంతమంది సిగరెట్ కాలుస్తుంటే, మరి కొందరి చేతుల్లో గ్లాసులుంటాయి. కింద మాత్రం మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని రాస్తారు. అది ఎవరు పట్టించుకుంటారు చెప్పండి? సినిమాలు, సీరియళ్లు, సిరీస్‌లు విషయం ఏదైనా ఫన్‌ను మద్యంతోనో, సిగరెట్‌తోనో లేదా డ్రగ్స్‌తోనో కలిపి చూపిస్తారు. అది ఫన్ కాదు సరికదా.. ప్రమా దం. కానీ టీనేజర్లు ఇవి చూస్తారు, ఫర్వాలేదు అనుకుంటారు. మొదట ఫన్, తర్వాత అడిక్షన్, మళ్లీ ఫన్.. ఇలా ఒక చక్రంలాగా ఉంటుంది. దాన్నుంచి వాళ్లు బయటపడలేక పోతున్నారు. ఆరోగ్యాలు పాడైపోతున్నాయి.

# ఆ విజయం వెనుక...

పరీక్షల వేళ.. పిల్లలపై ఉండే ఒత్తిడి అంతా ఇంతా కాదు. పైకి కనిపించకపోయినా తల్లిదండ్రులది కూడా అదే పరిస్థితి. ఈ వాతావరణాన్ని అనుకూలంగా మార్చుకోవడం ఎలా? పిల్లలు పరీక్షల్లో బాగా రాణించాలంటే ఏం చేయాలి? వంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల జెఇఇ టాపర్‌గా ఆంధ్రప్రదేశ్ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ పేరు మార్మోగిపోవడం తెలిసిందే. తను సాధించిన ఈ విజయం వెనుక, మనోజ్ఞ తల్లి పద్మజ కృషి ఎంతో ఉంది. కూతురుపై చదువు ఒత్తిడి పడకుండా ఆ అమ్మ ఏం చేశారు? టీనేజీ కూతురుతో ఎలా నడుచుకున్నారు?

గుంటూరుకు చెందిన మనోజ్ఞ జెఇఇలో దేశంలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన 14 మంది విద్యార్థుల్లో ఒకరు. మొత్తంగా 12.58 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. మనోజ్ఞకి లెక్కలు, కెమిస్ట్రీలో వందకి వంద మార్కులు వచ్చాయి. చదువులో చురుకుగా ఉండే మనోజ్ఞ 10వ తరగతిలో 600కి 588, ఇంటర్‌లో 470కి 466 మార్కులు తెచ్చుకుంది. తను ఈ ప్రతిభ సాధించడం వెనుక తండ్రి కిషోర్, తల్లి పద్మజ కృషి ఎంతోవుంది. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా కిషోర్, ప్రైవేట్ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌గా, పోషకాహార నిపుణురాలిగా పద్మజ విధులు నిర్వర్తిస్తున్నారు. తల్లిదండ్రులిద్దరూ తీరిక లేని పనిగంటల ఒత్తిడితో ఉన్నా కూతురు మనోజ్ఞపై ఆ ఒత్తిడి పెట్టలేదు. ఈ పరిస్థితిని తాము ఎలా అధిగమించారో పద్మజ ఇలా చెబుతున్నారు.

షరతులు పెట్టలేదు: 'మనోజ్ఞ చిన్నప్పటి నుంచి ఒక లక్ష్యం ఏర్పరచుకుని చదివేది. అయితే మెయిన్ పరీక్షలప్పుడు అందరు విద్యార్థుల్లాగానే తను కూడా విపరీతమైన ఒత్తిడిని ఎదుర్కొంది. ఆ సమయంలో మేమిద్దరం తనని ఏమీ అనేవాళ్లం కాదు. గట్టిగా అరవడం, కోప్పడడం వంటివి కూడా చేసేవాళ్లం కాదు. ర్యాంకు తెచ్చుకోవాలని కూడా షరతులు పెట్టలేదు' అని చెబుతున్న పద్మజ పిల్లల చదువుల కోసం తన కెరియర్ వృద్ధిని కూడా త్యాగం చేశారు. పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేటప్పుడు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నప్పుడు పిల్లలతో పాటు ఇంట్లోనే ఉండేవారు.

సోషల్‌మీడియా ఖాతాలు లేవు: ఈ రోజుల్లో పిల్లలు సోషల్ మీడియాకి బాగా అలవాటు పడిపోతున్నారు. ఈ పరిస్థితి గురించి కూడా పద్మజ మాట్లాడారు. 'ప్రపంచమంతా సోషల్ మీడియాలో మునిగితేలుతుంటే మా ఇంట్లోకి మాత్రం అది రాలేదు. చాలా కఠినంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. పదో తరగతి చదివేటప్పుడు మనోజ్ఞ ఇన్‌స్టా ఖాతాని ఉపయోగించేది. ఇది సరైన వయసు కాదని తనకి చెప్పాం. వెంటనే దాన్ని రద్దు చేసింది' అని చెప్పారు.

ఈ పరిస్థితిని పద్మజ ఇంకాస్త వివరంగా ఇలా చెప్పారు : 'టీనేజ్ పిల్లలున్న ఇళ్లల్లో అన్నింటికీ ఆంక్షలు పెడుతున్న తల్లిదండ్రులను పిల్లలు శత్రువులుగా చూస్తారు. మా ఇంట్లో కూడా ఆ పరిస్థితి ఎదురైంది. మనోజ్ఞ నా మాట కంటే వాళ్ల నాన్న, అన్న మాట ఎక్కువగా వినేది. ఆ పరిస్థితిని అర్థం చేసుకున్న నేను తనని తిట్టడం మానేశాను. తను చెప్పేది వినడం మొదలుపెట్టాను. క్రమంగా తన దృక్పథం నాకు తెలిసింది. ఆ తరువాత తను నా మాటలు వినడం ప్రారంభించింది. నా ఆందోళనలను అర్థం చేసుకుంది. అప్పుడు నేను మనోజ్ఞతో ఒకటే చెప్పాను. నువ్వు ఫోను ఉపయోగించుకో. అయితే దానికంటూ ఓ సమయం కేటాయించు. ఎప్పుడు ఆపాలో నువ్వే నిర్ణయించుకో. చదువుపై దృష్టి పెట్టు అని చెప్పాను' అంటున్న పద్మజ మాటలు ఎందరి తల్లులకో మార్గనిర్దేశం.

టీనేజి పిల్లలతో ఎలా వ్యవహరించాలో పద్మజ మాటలని బట్టి అర్థం చేసుకోవచ్చు. క్రమశిక్షణ వాతావరణాన్ని సమతుల్యం చేయడం ప్రతి ఒక్క కుటుంబం ఆచరించాలి. దీనిపై పద్మజ ఇలా అంటున్నారు. 'మేము స్క్రీన్‌లపై ఎక్కువ కాలం గడిపేవాళ్లం కాదు. విరామ సమయంలో ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి సిద్ధపడేవాళ్లం.



ఆదివారాల్లో మనోజ్ఞ 6 నుంచి 8 గంటలు చదివేది. మిగిలిన సమయంలో టీవీ చూసేది, బయటికి వెళ్లేది. విశ్రాంతి తీసుకునేది.

చదువు భారం పడకుండా : పిల్లలపై చదువు భారం పడకుండా ఉండాలంటే ఏం చేయాలో కూడా పద్మజ చెబుతున్నారు. 'మనోజ్ఞని ఉదయం 5 గంటలకి నిద్ర లేపేదాన్ని. ప్రశాంతమైన ఆ సయమం పిల్లల మానసిక ఆరోగ్యాన్ని చాలా ప్రభావితం చేస్తుంది. రోజంతా 12 నుంచి 14 గంటలు అధ్యయనం చేయడానికి కావాల్సిన శక్తిని ఇస్తుంది. ఒత్తిడి లేకుండా చదవమని నేను పదేపదే తనకి చెప్పేదాన్ని. ఎప్పుడైనా అలసటగా ఉంటే ఒక 10 నిమిషాలు కళ్లు మూసుకొని ప్రశాంతంగా ఉండమని అనేదాన్ని. అలాగే చేసేది.

ఇష్టంగా చదవమని అమ్మ చెప్పేది.. : సాయి మనోజ్ఞ
రెండు నెలల క్రితం అందరిలానే నేను కూడా పరీక్షలకి సిద్ధమయ్యాను. నాపుస్తకాల టేబుల్‌పై పుస్తకాలు ముందేసుకుని కూర్చొనేదాన్ని. ఫార్ములాస్,క్లిష్టమైనసమస్యలపై ఎన్నోసార్లు అధ్యయనంచేశాను. మాక్ టెస్టుల్లో మంచి మార్కులు వచ్చాయి. అయినా చివరి పరీక్షకి విపరీతమైన ఒత్తిడిని అనుభవించాను. అయితే అమ్మ చిన్నప్పటి నుండి ఒకటే చెప్పింది. 'ఇష్టంగా చదవమంది. కష్టం అనిపించినప్పుడు విశ్రాంతి తీసుకోమంది'. నేను అది తు.చ తప్పకుండా పాటించాను.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# వరి ధాన్యం తూకంలో వ్యత్యాసం రాకూడదు

## కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి , మే 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వరి ధాన్యం తూకంలో వ్యత్యాసం రాకూడదని కామారెడ్డి జిల్లా అదనపు%ట% కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలం కోమటిపల్లి, పోతాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణ శాఖ సమాచారం మేరకు అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉందని, రైతులు ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పి వేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు టార్ఫాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ధాన్యం తూకాల్లో వ్యత్యాసం రాకుండా చూడాలని హమాలీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల ఇంచార్జీలు, రైతులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్స్ తనిఖీలు చేసిన యాకోబు పాషా





నేరేడుచర్ల:మే13 (తెలంగాణ పత్రిక) నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న దుకాణాలలో 120 మైక్రోన్స్ కన్నా తక్కువ వాడే ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో బ్యాన్ చేయటం జరిగినది. అందులో భాగంగా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తేది అనగా 13-05-2025 న నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ ఆదేశాల మేరకు మేనేజర్ షేక్ యాకుబ్ పాష సిబ్బందితో సహా బేకరీలు, టిఫిన్ సెంటర్లు, కిరాణా షాపులు, సూపర్ మార్కెట్లు తనిఖీలు చేసి సుమారు 15 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేస్తూ 1 హెూటల్ మరియు 1 బేకరీకి 500/- చొప్పున జరిమానా విదించడం జరిగినది. పట్టణము లో గల అన్ని హెూటల్స్, బేకరీ, సూపర్ మార్కెట్లు, కిరాణా షాపులు మరియు టిఫిన్ సెంటర్ లో కచ్చితంగా 120 మైక్రోన్స్ గల ప్లాస్టిక్ ను మాత్రమే వాడాలని ఆదేశించనైనది. లేని యెడల జరిమానా విధించడం జరుగుతుంది మరియు చట్టా రీత్యా చర్యలు తీసుకోబడతారు. ఇట్టి కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టర్ షరీఫ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ , వార్డు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టపల్లి పద్మశాలి అన్నధానం సత్రం నూతన కార్యవర్గం ఎన్నిక



మఠంపల్లి, మే 13(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం సన్నిధిలో గల పద్మశాలి సత్రానికి నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 13 వ తేదీ మంగళవారం ఉదయం మట్టపల్లి దేవస్థానం లో ఈ కమిటీ ని హుజుర్ నగర్ నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు గుఱ్ఱం మార్కండేయ అధ్యక్షతన జరిగిన సమావేశం లో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.మట్టపల్లి అన్నదానం సత్రం అధ్యక్షులు గా చిన్నం. విరమల్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిదంగా సత్రం యొక్క కమిటీ ని కూడా ఏకగ్రీవంగా ప్రకటించారు.అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గం తెలంగాణా రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు. వీరమోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసింది.ఈ కార్యక్రమంలో పలువురు పద్మశాలి సంఘ నేతలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి అపన్న హస్తం

మల్లాపూర్ మే 13 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బైరవేణి సతీష్ గౌడ్ 30 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మెట్పల్లి పట్టణానికి చెందిన అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్, బండి లింగస్వామి గౌడ్, ఏనుగు వెంకట్ రెడ్డి, మొర సతీష్ తదితరులు ఉన్నారు.



# పౌర రక్షణ వాలంటీర్లుగా... నమోదు చేసుకోండి

## - యువతకు మై భారత్ పిలుపు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 13 (తెలంగాణ పత్రిక): భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, దేశవ్యాప్తంగా యువతను మై భారత్ పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదుకమ్మని పిలుపును ఇస్తోంది. నమోదు కాబడిన యువత జాతీయ ప్రయోజనాలలో ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు, సంక్షోభ సమయాల్లో కీలక పాత్రలు పోషించడానికి సాధికారతను కల్పించడం జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ సమిష్టి ప్రయత్నంలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతరత్రా ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలన పట్ల పూర్తి అవగాహనను కల్పించే శిక్షణను పొంది, తదనుగుణంగా ప్రతిస్పందించే స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్మించడం ఈ చొరవ లక్ష్యమని ఎన్వైకే అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉద్భవిస్తున్న భద్రతా సమస్యల దృష్ట్యా, బలమైన, కమ్యూనిటీ ఆధారిత ప్రతిస్పందన కోసం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పెరుగుతున్నదని. విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతు ఇవ్వడం, పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వీరికి రెస్క్యూ ఆపరేషన్, తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స, అత్యవసర సంరక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్, జన సమూహ నియంత్రణ, ప్రజా భద్రత, విపత్తు ప్రతిస్పందన, పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉన్నాయని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకటనను విడుదల చేసినట్లు తెలిపారు. సన్నద్ధమైన, శిక్షణ పొందిన పౌర దళం యొక్క ప్రాముఖ్యత గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉందని, ఈ జాతీయ మిషన్కు తోడ్పడటానికి మై భారత్ కట్టుబడి ఉందని ఈ నమోదు ప్రక్రియలో 18 సంవత్సరాల నుండీ 30 సంవత్సరాల లోపు వారైన యువత భాగస్వామ్యం కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సిద్దిపేట కొటిలింగెశ్వర ఆలయం పక్కన ఉన్న ఎన్వైకే కార్యాలయానికి వచ్చి పొందొచ్చునని ఆయన సూచించారు. మై భారత్, దాని యువ స్వచ్ఛంద సేవకుల యొక్క డైనమిక్ నెట్వర్కున్ను, ఇతర ఉత్సాహభరితమైన యువ పౌరులను-మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నదని రంజిత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న మై భారత్ వాలంటీర్లు, ఈ హెరీదాలో దేశానికి సేవ చేయాలనుకునే కొత్త వ్యక్తులు ఇద్దరూ చేర వచ్చునని తెలిపారు. ఈ చొరవ యువతలో పౌర బాధ్యతను, క్రమశిక్షణ యొక్క బలమైన భావాన్ని పెంపొందిం చడమే కాకుండా, క్లిష్టమైన పరిస్థితుల్లో వేగంగా పనిచేయడానికి ఆచరణాత్మక ప్రాణాలను రక్షించే నైపుణ్యాలు, శిక్షణతో వారిని సన్నద్ధం చేస్తుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనదని, అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుందని అన్నారు. సైట్ https://mybharat.gov.inలో యువత ముందుకు వచ్చి ఈ జాతీయ లక్ష్యం కోసం ఆసక్తిగల యువత/ప్రజలందరినీ సమీకరించాలని ఇది స్పష్టమైన పిలుపును కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని, మరింత సమచరనికై, సంబంధిత దిగువ ఫోన్ నెం: 96508 89829 లో కూడా సంప్రదించి పొందవచ్చునని నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా యువజన ఆదికారి ఎమ్.రంజిత్ రెడ్డి తెలిపారు తెలిపారు.

## ఇరువైన దేశవ్యాప్త కార్మికుల

# సమ్మె విజయవంతం చేయాలి



కామారెడ్డి మే 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వతీగ సమ్మెను మే 20వ తేదీన విజయవంతం చేయాలని అలాగే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ మాట్లాడుతూ. నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని అదేవిధంగా ఈ 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనము 60 జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని అలాగే 18 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని అనేకసార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసిన కార్మిక చట్టాలను పట్టించుకోకుండా కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగిస్తున్నారని కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకే పని ఇవ్వాలని కార్మికుల శ్రమదోపిడికి గురవుతున్నారని కార్మికుల యొక్క రోజువారి కొన్ని కారణాలవల్ల రానివారి డబ్బులు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు డబ్బులు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు మిగిలిపోతున్నాయని ప్రభుత్వమే అవుట్ సోర్సింగ్ కార్మికుల గా లేదా థర్డ్ సెక్షన్ కార్మికులుగా కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంటే కోట్లాది రూపాయలు కార్మికుల డబ్బులు మిగులుతాయని ప్రభుత్వానికి వారన్నారు అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని లేదా 65వ ప్రకారం 21000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట తప్పి కేవలం 15 వేల 600 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎలాంటి జీవో లేకుండా 11000 కార్మికులకు 3000 రూపాయలు పిఎఫ్ ఈఎస్ఐ పేరుతో అదనంగా వెయ్యి రూపాయలు కాంట్రాక్టర్ కండ్ల కనపడ్డట్టుగా కార్మికుల శ్రమను దోచుకుంటున్నాడని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కార్మికులకు పని ఇచ్చి కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికుల కనీస ఎనిమిది గంటలు మాత్రమే పనిచేయించాలని పని భారాన్ని తగ్గించాలని కార్మికులకు కనీస జాతీయ సెలవులు ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మరియు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ జిల్లా కోశాధికారి ఎండి రఫీ కామారెడ్డి ప్రభుత్వ పట్టణ అధ్యక్షులు సందీప్ ఆసుపత్రి కార్మికులు ఖై రత్ అలీ భాస్కర్ రజిత లక్ష్మి జమున నాగమణి వాసవి ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు,

## సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ కు

# ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ పురస్కారం

## షిల్లాంగ్ లో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం



కొత్తగూడెం టౌన్ మే 13 ( తెలంగాణ పత్రిక):బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తరపున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మరియు ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు.సింగరేణి సీఎండీగా శ్రీ ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేత ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపులభిస్తుందన్నారు. 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. -చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# కాపా అప్పయ్య పరామర్శించిన డిప్యూటీ సీఎం



తెలంగాణ పత్రిక ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 13 తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా.అప్పయ స్వగ్రామం గొల్లగూడెం గ్రామం కు వెల్లి మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య విషయాలను గురించి అడిగి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో పలు అంశాలపై చర్చించారు ఈ ఆయన వెంట వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వైరా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , వేమిశెట్టి నాగన్న, భాస్కర్ రావు కేతేపల్లి, గుండ్ల వెంకటేశ్వర్లు, కాపా శ్రీనివాసరావు పాల్గొన్నారు

# సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలి



తుర్కపల్లి, మే 13 (తెలంగాణ పత్రిక)సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని డాక్టర్ హిందూధర్ రెడ్డి, డాక్టర్ సూప్త సర్కార్ లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు రైతులకు అవగాహన కల్పించడానికి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరాల మేరకే రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, రసీదులను భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల, ఏవో శ్రీ ఉమా, ఏఈవోలు పృథ్వీరాజ్, రాకేష్, దివ్య, జెస్సి, రైతులు పాల్గొన్నారు

# మహిళ అదృశ్యం



గంగాధర మే 13 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో కనకట్ల శిరీష అనే మహిళ కనిపించకుండా పోయినట్లు తండ్రి, పిల్లి బాబు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు స్టేషన్ ఇన్చార్జి ఎస్సై స్వాతి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 10 వ తారీకు రాత్రి 7 గంటల సమయంలో కనకట్ల శిరీష అల్లుడు మహేష్ డబ్బుల విషయంలో గొడవ పడ్డారని మరుసటి రోజు ఉదయం ఉప్పర మల్యాల బస్టాండులో నిలబడి ఉన్న శిరీష ను తండ్రి , భర్త ఆమెను చూసి ఎటు వెళ్తున్నావు అని అడగగా గంగాధర వెళ్ళి సామాను కొనుక్కొని వస్తానని చెప్పి వెళ్లిన శిరీషమళ్ళీ తిరిగి ఇంటికి రాలేదు అని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్చార్జి ఎస్సై స్వాతి తెలిపారు

# చెక్ డ్యామ్ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా ఏప్రిల్ 13 వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటించారు డిప్యూటీ సీఎం స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం గ్రామ సమీపంలోని నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో వాగు పై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ పనులను శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో 8 కోట్ల రూపా యలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన కళ్యాణ మండపం పలు అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ పరిశీలించారు ఆయన మాట్లా డుతూ లక్ష్మీపురం లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు పువ్వాల దుర్గాప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య నూతి వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## ఇల్లందు ఏరియాలో విస్తృతంగా పర్యటించిన సింగరేణి సంస్థ సీ& ఎండి-ఎన్.బలరామ్

కొత్తగూడెం టౌన్ మే 13 ( తెలంగాణ పత్రిక):ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ ఈరోజు విస్తృతంగా పర్యటించారు. వారితో పాటు సంస్థ డైరెక్టర్ (ఈ &ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పిపి మరియు పా) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్ వి సూర్యనారాయణ, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా వారు కోయగూడెం ఓ.సి. వ్యూ పాయింట్ వద్ద బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు. తరువాత, జీఎం కార్యాలయములో అన్ని విభాగ అధిపతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి, నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గని వద్ద పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతి పై ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చెర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, బొగ్గు ఉత్పత్తితో నాణ్యతకు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా యస్ ఓ టూ జి.యం రామస్వామి, ప్రాజెక్ట్ ఆఫీసర్, కృష్ణ మోహన్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం సివిల్ రవి కుమార్, సూపరింటెండింగ్ సర్వే అధికారి రమా మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీజిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 12.ఈ రోజు మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి గారి ఆధ్వర్యంలో షేక్ రహీం కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, మచ్చ వైకుంఠం , యాస అంజిరెడ్డి, మర్ల మల్లేష్, మర్ల మల్లయ్య, మొగిలిపాక పాపయ్య, వెలిసోజు నరేందర్ చారి,చెన్నారం మహేష్, జక్కుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రికొత్తగూడెం: నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనను రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, జల్ సంచయ్ జెన్ భాగిదారి అమలుపై ఐటిడిఏ పీఓ రాహుల్‌తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వచ్చిన దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తిచేసి, అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. పరిశీలన పూర్తైన దరఖాస్తులను ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ కార్పొరేషన్ల వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు. రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితాలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకులకు అందించాలని సూచించారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్‌కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నట్లయితే వాటిని పరిశీలించాలని ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిలో వచ్చిన దరఖాస్తుల నివేదికలు రూ.50,000 నుండి రూ.5 లక్షల వరకు విడిగా అందించాలన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా ఆధారంగా మే 21 నుండి 30 తేదీల మధ్య జిల్లా స్థాయి కమిటీ పరిశీలన అనంతరం అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న మంజూరు పత్రాలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలనను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీని ఎంపిక చేశామని, మిగిలిన గ్రామపంచాయతీల్లో లబ్ధిదారుల అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్లకు అందజేసి, వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని జాబితాలో ఉన్న పేదల్లో నిజంగా నిరుపేదులను గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిజంగా నిరుపేదులుంటే వారి పేర్లను కూడా జతచేసి అర్హుల జాబితా తయారు చేసి, స్థానిక శాసనసభ్యుల సహకారంతో జాబితాను తుదిరూపం ఇవ్వాలని పేర్కొన్నారు. జల్ సంచయ్ జెన్ భాగిదారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా ఈ గుంతలను నిర్మిస్తున్నామని, చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జెఎస్‌జెబీ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని చెప్పారు. దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదటి స్థానానికి చేరువలో ఉందని, వారికి రూ.2 కోట్ల బహుమతి లభిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఫామ్ పాండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, నిన్న ఒక్కరోజే 230 ఫామ్ పాండ్స్‌కి మార్కింగ్ చేశామని పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, వసతిగృహాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా మరోనాడు ఆ గుంతలను నిర్మించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆమోదం లేకుండానే అనుమతి జారి

### నిర్మాణ అనుమతిపై తిరిగి విచారణ- పిర్యాదుతో నోటీస్ జారీ-ఇష్టా రాజ్యంగా గ్రామపంచాయతీ ఈవోల పని తీరు - కామారెడ్డి డిఎల్పిఓ శ్రీనివాస్

కామారెడ్డి, మే 13 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లో గత కొన్ని సంవత్సరాలుగా గృహ నిర్మాణ అనుమతి పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణ అనుమతిని ఈమధ్య పంచాయతీ సెక్రటరీ అనుమతిని మంజూరు చేయగా దానిపై ప్రత్యర్థి తీగల తిరుమల గౌడ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు పై మంగళవారం డిఎల్పిఓ శ్రీనివాస్ రెడ్డి, దోమకొండ గ్రామపంచాయతీని సందర్శించి నిర్మాణ అనుమతిపై పంచాయితీ కార్యదర్శి యాదగిరిని వివరాలను అడిగి తెలుసుకుని ధ్రువపత్రాలను పరిశీలించారు. ఆన్లైన్లో సమర్పించిన దస్తావేజుల ప్రకారం అనుమతి పొందిన రవీందర్ రెడ్డి నూతన దస్తావేజులు సమర్పించకపోవడంపై నోటీసులు జారీ చేయమని పంచాయతీ సెక్రటరీని డి ఎల్ పి ఓ ఆదేశించారు. గృహ నిర్మాణానికి సమర్పించిన దస్తావేజులు సరిగా లేకపోవడంపై నూతన దస్తావేజులు సమర్పించకపోవడంపై నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలో సర్పంచులు పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటికిని అధికారుల మధ్య సమతుల్యం దెబ్బతినడంతో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రమేయం లేకుండానే పంచాయితీ ఈవో అనుమతి ఇవ్వడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రత్యేక అధికారి ఆమోదం తీసుకున్న తర్వాత అనుమతులు మంజూరు చేయాల్సి ఉండగా, పాలకవర్గం లేనప్పటికిని ప్రత్యేక అధికారి పంచాయితీ ఈవోల మధ్య సమన్వయ లోపంతో ఇలాంటి జరగడము ఇబ్బందికరమని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అనుమతించకుండా నిలిపివేసిన అనుమతి ఈమధ్య నూతనంగా పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించగానే గృహ నిర్మాణానికి అనుమతించడంపై నూతన పంచాయతీ కార్యదర్శి పై పలు అనుమానాలు వ్యక్త నవ్వుతున్నాయి. దోమకొండ మండలంలోని గ్రామపంచాయతీలలో ఇష్టా రాజ్యంగా అసెస్మెంట్ నెంబర్ నిర్వహణపై పలు పత్రికల్లో వార్తలు వస్తుండడం గ్రామపంచాయతీ ఈవోల పనితీరుకు నిదర్శనంగా మారింది. ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ అనుమతి పై గతంలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న దస్తావేజులపై పరిశీలన చేయలేకపోవడం విచారకరమని బాధితుడు తీగల తిరుమల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు ధ్రువపత్రాలను సరిగా పరిశీలించి అనుమతిస్తే తగాదాలకు తావుండదని పలువురు భావిస్తున్నారు.

అధికారుల అవగాహన లోపము ప్రజలకు శాపంగా మారకూడదని పలువురు అనుకుంటున్నారు. పంచాయతీ అధికారి, ప్రత్యేక అధికరిల గృహ నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీలకు అవగాహనలేక పోవడం, జరుగుతున్నా లోపంపై త్వరలో ఉన్నతాధికారులు స్పందించి అవగాహన కల్పించి గృహ నిర్మాణదారులకు సౌకర్యం కలిగించే విధంగా చర్యలు చేపడతారని ఆశిద్దాం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయితీ ఈవో యాదగిరి, బాధితుడు తీగల తిరుమల గౌడ్ ఉన్నారు.

## వైభవంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు అమ్మ వారి ఆశీస్సులు అందరికి కలిగి ఉండాలి

### పి సీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం తెలంగాణ పత్రిక/: ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాతకు అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించారు. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాతకు పసుపు కుంకుమ లతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలను ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకుని ప్రధాన విధుల గుండా ఊరేగించారు.కళ్యాణ మహోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి పిసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఉదయం కుమ్మరి వారి నుండి ఏడంత్రాల బోనం, ఎర్కల వారినుండి ఎరుకల బుట్టి ని ఎదుర్కొచ్చారు.అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్,మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణగౌడ్,శివ కుమార్ గౌడ్ , రామ గౌడ్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్,రామా గౌడ్, పాపా గౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్, అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్,క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు జూలకంటి సంగమేశ్వర్, ప్రభాకర్,దేవన గారి శేఖర్,సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రైతులకు రైతు గుర్తింపు కార్డులపై అవగాహన రైతులు ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటలు సాగు చెయ్యాలి

### - గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్



దుబ్బాక ప్రతినిధి, మే13(తెలంగాణ పత్రిక):రైతులు ఒకే రకమైన పంటలు పండించకుండా ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటలు సాగు చేయాలని అలాగే ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వీటితోపాటు రైతు గుర్తింపు కార్డులపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ అన్నారు. మంగళవారం దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు, రైతులకు రైతు గుర్తింపు కార్డు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతుల సమస్యల ను తెలుసుకొని ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం విక్రయించాలన్నారు. రైతులు రైతు గుర్తింపు కార్డు కోసం భూమి ఉన్న ప్రతి రైతు ఆధార్ కార్డు జీరాక్స్, పట్టా పాస్ బుక్ జీరాక్స్, ఆధార్ నెంబర్ కి లింక్ ఉన్న మొబైల్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి రైతు గుర్తింపు కార్డుల కోసం నమోదు చేసుకొని రైతు గుర్తింపు కార్డు పొందాలన్నారు.ఈ రైతు గుర్తింపు కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్ వంటి పథకాలు అమలు చేయడానికి తోడ్పడతాయన్నారు. కావున ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆయిల్ పామ్ పంటపై ఉన్న సబ్సిడీల గురించి రైతులకు అవగాహన కల్పించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏ ఈఓ స్వర్ణలత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఇవ్వాలి


### పోతినేని సుదర్శన్ డిమాండ్



సుజాతనగర్ మండలం మే 13 (తెలంగాణ పత్రిక) మంగళవారం: సింగభూపాలెం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు సింగభూపాలెం గ్రామ రైతులతో కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి గోదావరి జలాలు సాగు భూములకు అందించాలని కోరారు, భూములు కోల్పోయేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం,తలాపునే గోదావరి నది ప్రవహిస్తున్నా రైతులకు సాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, జిల్లా రైతుల కష్టాలు తీర్చే విధంగా జిల్లా మంత్రులు చర్యలు చేపట్టాలని ఆయన కోరా రు, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్నారని,44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని ఆయన విమర్శించారు,దేశ రక్షణ కోసం, కార్మిక హక్కులు కాపాడుకోవడం కోసం, ఉపాధి హామీ కూలీలకు రెండు వందల రోజుల పని,600రూపాయల వేతనం ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లాకు తరతరాలుగా అన్యాయం జరుగుతోందని ఇప్పుడు కూడా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాకుండా అడ్డుకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు,మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ హర్తాళ్, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, సిఐటీయూ జిల్లా నాయకులు డి.వీరన్న మాట్లాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు,జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతి,లిక్కి నాగరాజు,చిమట వెంకటేష్,ఉగ్గం కోటేశ్వరావు,నల్లగొర్ల రమేష్,బడుగుల శివ,చేతుల సుందర్,తీట్ల వరయ్య,తంబళ్ళ స్వామి దాస్,కాకటి రామకృష్ణ,కాకటి ఆంద్రయ్య,కుర్రం విశ్వనాథం,పగడాల లక్ష్మణ్,పరిటాల చిన్న రామయ్య,మార్తి గోపాలరావు, చప్పిడి నరసింహారావు,రాజబోయిన సర్వయ్య,ఉగ్గం శ్రీను,పగడాల బాబు,కొండ ముచ్చలరావు, నామ జకరయ్య,తదితరులు పాల్గొన్నారు

## శాతవాహన వర్శిటీలో 'లా కాలేజీ'కి బార్ కౌన్సిల్ ఆమోదం

కరీంనగర్ తెలంగాణ పత్రిక 13:కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) మంజూరు కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన క్రుషి ఫలించింది. లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సు ప్రారంభం కానుంది. శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ గతంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్ళి సంబంధిత శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మొత్తం 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై వర్చువల్ గా శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపినట్లు తెలిపారు.


भारतीय विधिज्ञ परिषद
BAR COUNCIL OF INDIA

2. The Dean,
University College of Law, Telangana,
Satavahana University, Malkapur Road,
Karimnagar,
Telangana-505002.

Sub: Letter for fresh approval of affiliation to University College of Law, Telangana, Satavahana University, Telangana for imparting three year LLB course with intake of two sections of 60 students for the academic year 2025-26 and 2026-27, subject to compliance of Rules of Legal Education, 2008 and all circulars/directives/guidelines/notifications issued from time to time by the Bar Council of India with respect to maintenance of standards of Legal Education in addition to the specific clauses mentioned herein under in this letter.

Sir/Ma'am,

The Standing Committee of Legal Education Committee of BCI in its meeting held on 10.4.2025 duly considered the compliance report received from Registrar, Satavahana University, Telangana vide letter dated 29.3.2025 along with other documents and affidavit in response to the show-cause notice dated 27.2.2025.

The Compliance report has considered by the Standing Committee.

The C.L.E. has applied for fresh approval of affiliation for imparting three year LLB with intake of two sections of 60 students in each section.

After consideration, fresh approval of affiliation be granted to University College of Law, Telangana, Satavahana University, Telangana for imparting three year LLB with intake of two sections of 60 students in each section for the academic year 2025-26 and 2026-27 subject to the conditions as imposed by the Inspection Team of BCI and additional conditions imposed by the Standing Committee in order to ensure compliance with Rules of Legal Education 2008 and other stipulations/enumerations as per Rules of Legal Education & other guidelines/circulars issued in this regard

బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అతి త్వరలోనే శాతవాహన వర్శిటీకి అనుబంధంగా

తొందరలో లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం(2005-26) హామీ ఇచ్చారు. న్యాయశాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం లా కాలేజీ అనుమతికి ఆమోదం తెలపడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం నుండే ఎల్ ఎల్ బీ కోర్సును ప్రారంభానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ తోపాటు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 13 వానకాలం 2025-26 కు వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భముగా నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు.మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం లో నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నకిలి విత్తనాలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.వ్యవసాయ,పోలీస్ శాఖ అధికారులతో ప్రత్యేక స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు.ఈ స్పెషల్ స్క్వాడ్స్ బృందాలు నకిలి విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.వ్యవసాయ అధికారి గోపాల్ మట్లాడుతూ...విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని, పంట కాలం ముగిసేవరికి రసీదును జాగ్రత్త పరచాలన్నారు.విత్తన నాణ్యత లోపం వలన జరిగే పంట నష్టమును నిర్ధారించి, పంట నష్ట పరిహారం ఇప్పించడానికి విత్తన కొనుగోలు రసీదు తప్పనిసరి అని గుర్తుంచుకోవాలన్నారు.కొనుగోలు చేయధలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పై ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలని తెలియజేసారు.అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ మట్లాడుతూ..ఎం ఆర్ పి రేటు కన్న ఎక్కువ ఇచ్చి విత్తనాలు కొనగోలు చేయరాదన్నారు.ఎవరైన ఎం ఆర్ పి రేటు కన్నా ఎక్కువ అమ్మజూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి తెలియచేయాలన్నారు.సమీపంలో లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుంచి కాకుండా ఇతరుల ధగర నుండి విత్తనాలు కొనరాదని, ప్రధానంగా విడి విత్తనాలు అమ్మే వారి దగ్గర,రాత్రి సమయంలో అమ్మే వారి దగ్గర, ఎం ఆర్ పి రేటు కంటే తక్కువగా అమ్మే వారి దగ్గర,అనుమానాస్పదంగా వ్యవహారించే వారి దగ్గర,అసలు కొనరాదన్నారు.ఎవరైన నకిలి విత్తనాలు అమ్మటానికి ప్రయత్నం చేస్తే వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి కాని పోలీస్ అధికారులకు గానీ గోప్యంగా తెలియచేయాలన్నారు.మండల వ్యవసాయ అధికారి, ప్రత్యేక స్క్వాడ్స్ వచ్చి నకిలి విత్తనాలను స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఛట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తేలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.